లక్ష్యం సమస్యమీది..! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్ రీజనల్ మేనేజర్, సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం సమస్యమీది..! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
కె.శ్యామ్, రీజనల్ మేనేజర్ సెల్: 63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:306 సోమవారం 29-12-2025 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# ప్రపంచంలో విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గం.

- ప్రపంచ స్థాయిలో భారతదేశానికి గుర్తింపు, కీర్తి ప్రతిష్టలు తెచ్చేవి విద్య, క్రీడలు మాత్రమేనని వీటిపై యువత ప్రత్యేక దృష్టి పెట్టాలి
- ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యం
- యూనియన్ బ్యాంకు ద్వారా రూ.18 లక్షలు విలువచేసే కంప్యూటర్లు, సైన్సు ల్యాబ్లు, తదితర మౌలిక సదుపాయాలు విద్యార్థులకు అంకితం.
- కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్...







**పశ్చిమగోదావరి జిల్లా (నరసాపురం): డిసెంబర్ 28, 2025.(లక్ష్యం న్యూస్)**

నరసాపురం మండలం పెదమైనవాని లంక గ్రామంలో ఆదివారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో యూనియన్ బ్యాంకు వారి సహకారంతో రూ.18 లక్షలు విలువచేసే కంప్యూటర్లు, సైన్సు ల్యాబ్లు, తదితర మౌలిక సదుపాయాలు ప్రారంభించి, కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ విద్యార్థులకు అంకితం చేశారు. కేంద్ర ఆర్థిక శాఖామంత్రితో పాటు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి.వి.యన్.మాధవ్, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, తణుకు ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఏపిఐఐసి ఛైర్మన్ మంతెన రామరాజు, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థిని, విద్యార్థులతో మమేకమై వారితో కొద్దిసేపు కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ముచ్చటించారు. కొన్ని ప్రశ్నలు వేసి సమాధానం రాబట్టారు. డిజిటల్ క్లాసులు ద్వారా ప్రపంచలో జరుగుచున్నవాటిని, ఉన్నత విద్యా ప్రమాణాలు చక్కగా తెలుసు కోవచ్చునని, ప్రతి విద్యార్థి హాజరు అయ్యేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తీరప్రాంత యువతీ, యువకులు ఉన్నత చదువులు చదివి దేశానికి, రాష్ట్రానికి మంచి సేవలు అందించాలని అన్నారు. తీర ప్రాంతానికి ఏమి కావాలన్నా చెయ్యటానికి సిద్ధంగా ఉన్నామని, మీరు బాగా చదవాలి అని అభివృద్ధి, సంక్షేమం మేము చూసుకుంటామని అన్నారు. చదువుతోపాటు క్రీడల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రపంచ స్థాయిలో మన భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చేది విద్య, క్రీడలు తోనే సాధ్యమని విద్యార్థులు మంచి ఆలోచనలతో ముందుకు సాగి దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత కూడా యువతదేనని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసి రాజు, డియస్పి డా.జి.శ్రీవేద, యూనియన్ బ్యాంకు యండి ఆశీస్ పాండే, యస్ యల్ బిసి సి.వి.యన్.భాస్కర్, రీజనల్ హెడ్ మన్యం, యస్ యల్ బిసి ఏజియం శ్రీనివాసు,

## ఆంధ్రప్రదేశ్‌లో మొబైల్ కనెక్టివిటీ లేని గ్రామాల సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని కేంద్ర గ్రామీణాభివృద్ధి & కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్

**గుంటూరు (లక్ష్యం న్యూస్)**

- పెమ్మసాని క్యాంప్ కార్యాలయంలో ఇండస్ట్ అవర్స్ నిర్వాహకులు ఆదివారం సంప్రదించారు. టవర్స్ ఏర్పాటు తదితర అంశాలపై ఇబ్బందులను ఈ సందర్భంగా పెమ్మసాని గారికి వివరించారు.

పెమ్మసాని కామెంట్స్

- రాష్ట్రంలో మొత్తం 414 గ్రామాల్లో మొబైల్ కనెక్టివిటీ లేదన్న విషయం తన దృష్టికి వచ్చిన వెంటనే దీనిపై అత్యంత ప్రాధాన్యతతో చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు.
- ఈ గ్రామాల్లో పరిశీలన చేయగా, 120 గ్రామాల్లో ఒక్క మొబైల్ టవర్ కూడా లేని పరిస్థితి ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు.
- ఈ 120 గ్రామాల్లో డిజిటల్ భారత్ నిధి (%ణదీచీ%) స్కీమ్ కింద రూ.120 కోట్ల వ్యయంతో కొత్త మొబైల్ టవర్ల ఏర్పాటు పనులు చేపట్టినట్లు వివరించారు.
- ఈ టవర్ల ఏర్పాటును తాను నిరంతరం సమీక్షిస్తున్నానని, డిసెంబర్ 2026 నాటికి పనులు పూర్తిచేయాలనే స్పష్టమైన గడువును నిర్ణయించినట్లు తెలిపారు.
- ఇవే కాకుండా, మిగిలిన 250కి పైగా గ్రామాల్లో టవర్లు ఉన్నప్పటికీ, ఒక్కటే టవర్ ఉండటం, గ్రామం మొత్తం నెట్‌వర్క్ కవర్ కాకపోవడం,లేదా ఒక్క కంపెనీ సేవలకే పరిమితమవడం వంటి సమస్యలు ఉన్నాయని చెప్పారు.
- ఈ గ్రామాల్లో కనెక్టివిటీని మరింత బలోపేతం చేసేందుకు ప్రైవేట్ టెలికాం సంస్థలు మరియు ఇండస్ టవర్స్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.
- ఈ ప్రాంతాల్లో కొత్త టవర్లు ఏర్పాటు చేసి సేవలను విస్తరించేందుకు ముందుకు రావాలని వారిని ప్రోత్సహించినట్లు చెప్పారు.
- గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన మొబైల్ కనెక్టివిటీ అందించేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం, సమన్వయం అందిస్తామని స్పష్టం చేసినట్లు తెలిపారు.
- గ్రామాల్లో మొబైల్ కనెక్టివిటీ అనేది ఇక లగ్జరీ కాదని, మౌలిక అవసరమని పేర్కొన్నారు.
- డిజిటల్ ఇండియా లక్ష్యాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లడమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

# సుపరిపాలనకు రామరాజ్యమే బెంచ్ మార్క్

- దేశ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా అయోధ్య
- అయోధ్యలో శ్రీరామచంద్రుణ్ని దర్శించుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



**అయోధ్య, డిసెంబర్ 28 : (లక్ష్యం న్యూస్)**

సుపరిపాలనకు రామరాజ్యమే బెంచ్ మార్క్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. మంచి పరిపాలనను రామరాజ్యంతోనే పోల్చుకుంటామని అన్నారు. ఆదివారం అయోధ్యలో శ్రీరాముడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అత్యుత్తమ పాలనకు రాముడి పాలనే కొలమానంగా తీసుకుంటామని అన్నారు. అయోధ్యలో నిర్మించిన రామమందిరం మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఎన్నో వివాదాల అనంతరం ఆలయం నిర్మితమై దేశ ప్రజల కల సాకారమైందన్నారు. భారత్‌లో ఆధ్యాత్మిక కేంద్రంగా అయోధ్య రామాలయం మారిందని అన్నారు. ఆలయ నిర్మాణంతో పాటు యూపీలో సుపరిపాలన అందిస్తున్న యోగీ ఆదిత్య నాథ్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. దేశంలోని ఇతర దేవాలయాలకు అయోధ్య రామాలయం మార్గదర్శకంగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు.



సాంకేతికంగా ముందుడుగు వేస్తున్న భారత్‌ను ఎవరూ నిలువరించలేరని స్పష్టం చేశారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యంలో యూపీ, బీహార్‌లు కూడా కీలక పాత్ర పోషించాలని అన్నారు. శ్రీ రాముడి దర్శనం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో స్పందించారు. 'శ్రీ రాముడు పాటించిన విలువలు కాలానికి అతీతంగా ఎప్పుడూ స్ఫూర్తినిస్తుంటాయి. రాముడు పాటించిన విలువలు సుపరిపాలనకు నిరంతరం మార్గదర్శంగా నిలుస్తాయి. అయోధ్యలో శ్రీరామ దర్శనం నాకు నూతన శక్తిని ఇచ్చింది' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

## కంభంపాటి కుటుంబ సభ్యులను పరామర్శించిన సీఎం



**కృష్ణా జిల్లా (లక్ష్యం న్యూస్)**

ఉంగుటూరు మండలం పెద్దవుటుపల్లిలోమాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్ రావు నివాసానికి వెళ్లిన సీఎం చంద్రబాబు నాయుడు .ఇటీవలే మాతృమూర్తిని కోల్పోయిన కంభంపాటిని పరామర్శించిన సీఎం



చంద్రబాబు .కంభంపాటి రామ్మోహన్ రావు మాతృమూర్తి వెంకట నరసమ్మ చిత్రపటానికి నివాళి అర్పించిన ముఖ్యమంత్రి.కంభంపాటి కుటుంబ సభ్యులను పరామర్శించిన సీఎం

## రతన్ టాటాకు వైయస్ జగన్ నివాళి

**తాడేపల్లి (లక్ష్యం న్యూస్)**

దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా జయంతి. ఈ సందర్భంగా వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్.. రతన్ టాటాకు నివాళి అర్పించారు. వైయస్ జగన్ ట్విట్టర్ వేదికగా..'టాటా సంస్థను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన 'భారతదేశ రత్నం' రతన్ టాటా. ఆయన దాతృత్వం, వారసత్వం మనందరికీ స్ఫూర్తి దాయకం' అని పోస్టు చేశారు.



## చంద్రబాబుది పచ్చి అవకాశవాద రాజకీయం



**అనంతపురం:(లక్ష్యం న్యూస్)**

సీఎం చంద్రబాబుది పచ్చి అవకాశవాద రాజకీయమని, ఎప్పుడు ఏ సమస్య వచ్చినా, ప్రజల దృష్టి మరల్చేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేయడం ఆయనకు అలవాటని, అందులో భాగంగానే ఇప్పుడు ఫ్లెక్సీలు, జంతు బలులు అంటూ అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ నేత సాకే శైలజానాథ్ ఆక్షేపించారు. వైయస్ఆర్‌సీపీ ఏ హింసనూ ఏనాడూ ప్రోత్సహించలేదన్న ఆయన, నిజానికి ఆ పని తెలుగుదేశం పార్టీ చేస్తోందని స్పష్టం చేశారు. ఫ్లెక్సీల వద్ద పొట్టేళ్లు బలి ఇచ్చారని, యువకులపై కేసు పెట్టిన పోలీసులు, వారిని హింసించి, ఆ తర్వాత నడిరోడ్డుపై నడిపించారని దుయ్యబట్టారు. ఆ స్థాయిలో యువకులను హింసించేంత నేరం వారేం చేశారని నిలదీశారు.గతంలో చంద్రబాబు, ఆయన బావమరిది, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఫ్లెక్సీల వద్ద కూడా వేర్వేరు సందర్భాల్లో ఇలాగే పొట్టేళ్ల తల కొట్టి, ఆ రక్తంతో ఫ్లెక్సీలకు రక్త తర్పణం చేశారని సాకే శైలజానాథ్ గుర్తు చేశారు. అవేవీ చంద్రబాబుకు, హోం మంత్రికి కనిపించడం లేదా? అన్న ఆయన, మరి ఆ పని చేసిన టీడీపీ కార్యకర్తలపైనా ఇప్పుడు కేసులు పెడతారా అని, అనంతపురంలో మీడియాతో మాట్లాడిన సాకే శైలజానాథ్ ప్రశ్నించారు.ప్రెస్‌మీట్‌లో సాకే శైలజానాథ్ ఇంకా ఏం మాట్లాడారంటే..:

**మరి వాటి సంగతేమిటి బాబూ?:**

జగన్‌గారి పుట్టినరోజు సందర్భంగా ఒకటి, రెండు చోట్ల ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఫ్లెక్సీల వద్ద పొట్టేళ్లు కొడితే, అది పెద్ద నేరం అన్నట్లు.. రాష్ట్రంలో గతంలో ఎక్కడా అలా జంతుబలి జరగనట్లు మీరు (సీఎం చంద్రబాబు), మీ హోం మంత్రి మాట్లాడుతున్నారు. దాని వల్ల సమాజం నాశనమై పోతున్నట్లు నిందిస్తున్నారు. యువతను ప్రభావితం చేస్తున్నట్లు పిచ్చి ఆరోపణలు చేస్తున్నారు. అలా చేసి హింసను ప్రేరేపిస్తున్నారు కాబట్టి, రాష్ట్ర బహిష్కరణ చేస్తామని అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారు.

మరి జాతరలు, గ్రామోత్సవాల్లో కూడా జంతుబలులు సహజం. వాటిని కూడా తప్పు పడుతున్నారా? మొక్కుల కోసం జంతుబలి ఇచ్చిన వారిపైనా చర్యల తీసుకుంటారా? లేదా రాష్ట్రంలో జంతుబలులనే నిషేధిస్తారా?.

జగన్‌గారి ఫ్లెక్సీల వద్ద పొట్టేళ్ల బలిని అంతగా తప్పు పడుతున్న మీకు.. హిందూపురంలో మీ బావమరిది నందమూరి బాలకృష్ణ గెలుపు తర్వాత పదుల సంఖ్యలో పొట్టేళ్లు నరికి, వాటి తలకాయలతో ఆయన ఫ్లెక్సీకి దండ వేశారు. అది కనిపించడం లేదా బాబుగారూ?. ఇంకా 2023లో మీ (చంద్రబాబు) పుట్టినరోజు సందర్భంగా మీ పార్టీ కార్యకర్తలు పొట్టేళు నరికి, రక్తంతో మీ ఫ్లెక్సీకి రక్త తర్పణం చేశారు. అంతెందుకు గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజున, అనేకచోట్ల మీ ఫ్లెక్సీలు పెట్టి, బహిరంగంగా పొట్టేళ్లు నరికి, ఆ రక్తాన్ని మీ ఫ్లెక్సీలకు తర్పణం చేశారు. అవన్నీ నిజం కాదా? మరి వాటికేం సమాధానం చెబుతారు?.

కదిరి దగ్గర జనసేన కార్యకర్త ఇంట్లో చిన్న గలాటా జరిగితే, దాన్ని కూడా వైయస్ఆర్‌సీపీకి అంటగట్టి బురదచల్లే ప్రయత్నం చేశారు. చివరకు ఆ యువకుడి సోదరి, పూర్తి వివరాలు స్వయంగా చెప్పింది.

## కూటమి పాలనలో నిలువెత్తు నిర్లక్ష్యంలో ఆలయాలు

**తాడేపల్లి: (లక్ష్యం న్యూస్)**

రాష్ట్రంలో ఆలయాలు, దేవుళ్లను రాజకీయాల కోసం వాడుకుంటున్న కూటమి ప్రభుత్వ తీరుపై ప్రజలు చీదరించుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టీటీడీలో అనేక అపచారాలు జరుగుతున్నా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదని మండిపడ్డారు. తిరుమలలో అన్యమత ప్రచారం జరుగుతున్నా, రీల్స్ చేస్తున్నా, మద్యం, మాంసాహారం యథేచ్ఛగా కొండమీదకు తీసుకొస్తున్నా టీటీడీ బోర్డు ఏం చేస్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొందని, కూటమి పాలనలో టీటీడీ వ్యవస్థ పూర్తిగా నీరుగారి పోయిందని అన్నారు. కూటమి పాలనలో రాష్ట్రంలోని ఆలయాల నిర్వహణలో నిలువెత్తు నిర్లక్ష్యం చోటు చేసుకుందని.. భక్తులు దైవ దర్శనానికి వెళ్తే ప్రాణాలతో తిరిగొస్తామన్న నమ్మకం లేకుండా పోయిందని గుర్తు చేశారు. చంద్రబాబు హయాంలో ప్రతిసారి హిందుత్వం మీద దాడి జరగడం పరిపాటిగా మారిందని.. తిరుపతి, అన్నవరం,కాశీబుగ్గ క్షేత్రమేదైనా కూటమి పాలనలో వరుస అపచారాలు చోటుచేసుకుంటున్నా.. భక్తుల రక్షణ కోసం ఎలాంటి



చర్యలు తీసుకోవడం లేదని మల్లాది విష్ణు ఆక్షేపించారు. మరోవైపు రాష్ట్రంలో యథేచ్ఛగా గోవధ జరుగుతున్నా.. విశాఖ కేంద్రంగా భారీగా గోమాంసం నిల్వలు పట్టుబట్టినా కూటమి నేతలు ఎందుకు నోరు మెదపడం లేదని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మల్లాది విష్ణు నిలదీశారు.
ప్రెస్‌మీట్‌లో మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఇంకా ఏం మాట్లాడారంటే..:

# చంద్రబాబుది పచ్చి అవకాశవాద రాజకీయం

(మొదటిపేజీ తరువాయి )

మెడికల్ కాలేజీలు, శాంతిభద్రతల వైఫల్యం కప్పిపుచ్చేందుకే..:

రాష్ట్రం అతలాకుతలం అవుతుంటే.. శాంతిభద్రతలు ఛిద్రమవుతుంటే.. గంజాయి బ్యాచ్‌లు పెరుగుతూ పదులు, వందల కేజీల్లో గంజాయి దొరుకుంటే.. మీ నేతలు తప్పుడు పత్రాలతో దొంగ రిజిస్ట్రేషన్లు చేసుకుంటుంటే.. సగటు మనుషులు బిక్కుబిక్కుమంటూ పోలీసు స్టేషన్లకు వెళ్తుంటే.. ఎమ్మెల్యేలు చెప్పొలని వారు తిప్పి పంపిస్తుంటే ఇవన్నీ మీకు కనిపించడం లేదా? కేంద్ర హోంమంత్రి అమిత్ షా శాంతిభద్రతలపై మీకు లేఖ రాయలేదా? శాంతిభద్రతలే కాదు, ఏమీ లేదు ఇక్కడ. రాష్ట్రంలో పారిశ్రామికీకరణ లేదు. ఉద్యోగాలు లేవు. పెట్టుబడులు లేవు. ఆలయాలకు రక్షణ లేదు. అన్ని చోట్లా మీ పార్టీ దుర్మార్గమైన ఆలోచనలతో ప్రజల జీవితాల్ని అతలాకుతలం చేస్తున్నారు. ఇవన్నీ కప్పి పుచ్చేందుకు ఇలా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఇంకా, మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు నిర్ణయిస్తే, మీరు చేస్తున్న అవినీతి, అక్రమ వ్యవహారం అర్థమై, ఎవరూ బిడ్ వేయలేదు. అందుకే ఒక్కటంటే ఒక్కటే సరైన బిడ్ రాలేదు. జగన్మోహన్‌రెడ్డిపై నమ్మకంతోనే మెడికల్ కాలేజీల బిడ్లు వేయడానికి ఎవరూ రాలేదు. వీటన్నింటి నుంచి డైవర్షన్ కోసం, ఇప్పుడు ఫ్లెక్సీలు, రక్తతర్పణాలు అంటూ అనవసర రచ్చ చేస్తున్నారు.పోలీసులు అది గుర్తు చేసుకోండి: పోలీసు అధికారులకు కూడా చెబుతున్నాం. మీరు ఈ ప్రభుత్వం చెప్పినట్లు నడుచుకోవడం లేదు. టీడీపీ ప్రభుత్వంపై ప్రమాణం చేసి మీరు ఉద్యోగాల్లోకి రాలేదు. భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ఉద్యోగాల్లోకి వచ్చారు. అనంతపురంలో రోడ్డు వేస్తుంటే టీడీపీ దిమ్మె కూలగొట్టారు. ఇక్కడ కాంట్రాక్టర్ మీ వాడు. అధికారులు మీ చెప్పుచేతల్లో ఉన్న వాళ్లు. జేసీబీ డ్రైవర్ కూడా మీవాడే. కానీ జనం మీద బలం చూపిస్తామంటే కుదరదు. పోలీసు శాఖ ఉన్నది న్యాయాన్ని రక్షించడం కోసం. ప్రజలకు రక్షణ కల్పించడం కోసం. అంతేకానీ, అధికార పార్టీ వారు చెప్పింది చేయడం కోసం కాదని సాకే శైలజానాథ్ స్పష్టం చేశారు

## కమిటీల నియామకంపై నాయకులంతా సీరియస్‌గా దృష్టిపెట్టాలి

తాడేపల్లి: కమిటీల నియామకంపై నాయకులంతా సీరియస్‌గా దృష్టి పెట్టాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. ఆదివారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులతో పార్టీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో సజ్జల రామకృష్ణారెడ్డి...ఏమన్నారంటే...వైయస్ఆర్‌సీపీ కమిటీల నిర్మాణంపై నాయకులంతా సీరియస్‌గా దృష్టిపెట్టాలి. ఇది ఒక స్పెషల్ డ్రైవ్ లా ముందుకు తీసుకెళ్లాలి. అందరూ ఫోకస్‌తో పనిచేయాలి. పార్టీ కార్యక్రమాలతో పాటు కమిటీల నిర్మాణం అనేది కూడా అత్యంత ప్రాధాన్యమైనదని మన నాయకుడు జగన్ గారు ప్రత్యేకంగా చెప్పారు. కమిటీల్లో నియామకాలు నిర్మాణాత్మకంగా జరగాలి, మొక్కుబడిగా ఉండకూడదని అధినేత జగన్ గారు చెప్పారు. ఫిబ్రవరి మొదటి వారంలోగా కమిటీలన్నీ నియామకాలు పూర్తి అవ్వాలి. విలేజ్, వార్డు కమిటీలు త్వరగా పూర్తిచేయాలి, డేటా అంతా ఎలాంటి తప్పులు లేకుండా సరిగా ఉండాలి. డేటా ప్రొఫైలింగ్ సరిగా ఉంటే మనకు భవిష్యత్ లో అనేక ఉపయోగాలు ఉంటాయి, పార్టీ కేంద్ర కార్యాలయంతో అనుసంధానం జరుగుతుంది. దాదాపు 15 లక్షల మంది వైయస్ఆర్‌సీపీ సైన్యానికి కేంద్ర కార్యాలయం నుంచి సమాచారం నేరుగా అందేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. ఇదంతా కూడా ఆర్గనైజ్డ్ సోల్జర్స్ ను రెడీ చేసే కార్యక్రమంలో భాగమే. ఇప్పటికే ప్రతి నియోజకవర్గం నుంచి డిజిటల్ మేనేజర్లు కూడా అందుబాటులో ఉన్నారు. కమిటీల నియామకంపై నాయకులకు అవసరమైన ఓరియంటేషన్ కూడా ఇప్పటికే ఇస్తున్నాం. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో సైంటిఫిక్‌గా కమిటీల నియామకం పూర్తి అయ్యాయి. కడప పార్లమెంట్, వేమూరు, పుంగనూరు, మడకశిర ఇలా కొన్ని నియోజకవర్గాల్లో పైలెట్ ప్రాజెక్ట్ గా మైక్రో లెవల్ లో కూడా అన్ని కమిటీలు పూర్తయ్యాయి. కమిటీల నియామకంపై పార్టీ సీనియర్ నాయకులు కొందరితో టాస్క్ ఫోర్స్ టీమ్‌ను కూడా ఏర్పాటు చేశాం, వారంతా కూడా అవసరమైన సమావేశాలు నిర్వహించుకుని ఇది ఒక డ్రైవ్ లాగా చేయాలని నిర్ణయించాం. కమిటీల నియామకాలు అన్నీ పక్కాగా జరిగితే ఏ ఎన్నికలు జరిగినా సులభతరమవుతుంది. పార్టీ అనుబంధ విభాగాల కమిటీలు పక్కాగా ఉంటే పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా విజయవంతం చేయవచ్చు.

## వైయస్ఆర్‌సీపీలోకి టీడీపీ మైనార్టీ నేత ముక్తియార్ చేరిక

అనంతపురం: 999




తెలుగుదేశం పార్టీ మైనార్టీ నేత, ఆ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం అనంతపురంలో వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో ఆయన తన అనుచరులతో కలిసి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంపై విశ్వాసంతో టీడీపీ నాయకుడు ముక్తియార్, ఆయన అనుచరులు వైయస్ఆర్‌సీపీలో చేరడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, అభివృద్ధిని పూర్తిగా విస్మరించి అరాచక పాలన కొనసాగిస్తోందని విమర్శించారు.ప్రభుత్వం అన్ని వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకుని, ముఖ్యంగా పోలీస్, రెవెన్యూ శాఖలను అడ్డుపెట్టుకుని ప్రజలకు రక్షణ లేకుండా చేస్తున్నదని ఆరోపించారు. వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పారు. జిల్లా కేంద్రం నుంచి గ్రామాల వరకు ఇదే పరిస్థితి కొనసాగుతోందన్నారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వైసీపీ శ్రేణులను లొంగదీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇంటి గొడవల వరకు పోలీసులు జోక్యం చేసుకుని పంచాయతీలు చేస్తున్నారని మండిపడ్డారు. అనంతపురం జిల్లా కేంద్రంలో అమాయక ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని, అధికార పార్టీ నేతలే బహిరంగంగా ఆస్తులు కాజేస్తున్నారని ఆరోపించారు.తాడిపత్రి, ఉరవకొండ, రాయదుర్గం, రాప్తాడు వంటి నియోజకవర్గాల్లో పోలీసులను అడ్డుపెట్టుకుని అధికార పార్టీ నేతలు దౌర్జన్యాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఇంటి పెద్దలు మరణిస్తే వారి ఆస్తులపై కన్నేసి అధికార పార్టీ నేతలు కబ్జాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికార పార్టీ అరాచకాలను డైవర్ట్ చేయడానికే ఇటీవల గుల్జార్‌పేటలో దిమ్మె తొలగింపు పేరుతో వైసీపీ నాయకుడిని అరెస్ట్ చేశారని చెప్పారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన వైయస్ఆర్‌సీపీ నేతలతో సీఐ స్థాయి అధికారి అనుచితంగా మాట్లాడడం దురదృష్టకరమన్నారు.ఇటీవల వైయస్ జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించినందుకు లా అండ్ ఆర్డర్ పేరుతో కేసులు పెట్టారని విమర్శించారు. టీడీపీకి ఒక న్యాయం, ప్రతిపక్షాలకు మరో న్యాయం ఉండదని ప్రశ్నించారు. హిందూపురంలో బాలకృష్ణ ఫొటోకు పొట్టేళ్ల తలలు వేలాడదీసిన ఘటనపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించిన బైక్ ర్యాలీకి హాజరైన వైసీపీ నాయకులపై బైండోవర్ కేసులు పెట్టడం ద్వారా పోలీస్ వ్యవస్థనే నాశనం చేస్తున్నారని అన్నారు. డాక్యుమెంట్లతో బాధితులు ఫిర్యాదు చేసినా పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఎవరికీ భయపడబోమని, ఎక్కడ అన్యాయం జరిగినా ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. అధికారం అడ్డుపెట్టుకుని కేసులు పెడతామంటే ఊరుకోబోమని, అన్ని విషయాలను చట్టపరంగా ఎదుర్కొంటామని తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలోనే అధికార పార్టీ ఆగడాలకు అడ్డుకట్ట వేస్తామని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు

## మంగళగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ఎదుట వాహనాల నిలుపుదల - భక్తులకు తీవ్ర ఇబ్బందులు



మంగళగిరి డిసెంబర్ 28 ( లక్ష్యం న్యూస్) మంగళగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం వద్ద గుడి ఎదుట అనధికారికంగా వాహనాలను నిలుపుదల చేయడం వల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసినప్పటికీ, ఆలయం తూర్పు వైపు, ఆలయ ఉత్తర ద్వారం వైపు రోడ్డుపై వాహనాలను నిలిపివేయడం నిత్యసాధారణంగా మారింది. ఆలయ సిబ్బంది ఉన్నప్పటికీ చోద్యం చూస్తున్నారే తప్ప ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడంలో పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు.గుడికి దర్శనానికి వచ్చే భక్తులు, వృద్ధులు, మహిళలు ఈ వాహనాల కారణంగా నడవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఆలయ ప్రాంగణం వద్ద వాహనాలు నిలుపుదల చేయడంతో ట్రాఫిక్ సమస్య ఎక్కువ తీవ్రతరం అవుతుంది.ముఖ్యంగా పండుగలు, వారాంతాల్లో రహదారి ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారుతోంది. అయినప్పటికీ ఈ విషయంపై ఆలయ అధికారులు, సిబ్బంది పట్టించుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే గుడి ఎదుట వాహనాల నిలుపుదలపై కఠిన చర్యలు తీసుకొని, పార్కింగ్ స్థలాన్ని తప్పనిసరిగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని భక్తులు కోరుకుంటున్నారు..ఆలయ పరిసరాల్లో భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించాల్సిన బాధ్యత దేవస్థాన అధికారులపై ఉందని పలువురు సూచిస్తున్నారు.

# ప్రపంచంలో విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గం.

(మొదటిపేజీ తరువాయి )

యల్లియం ఏ.నాగేంద్రప్రసాదు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, నరసాపురం టీడీపీ ఇంచార్చి పొత్తూరి రామరాజు, జిల్లా బిజెపి అధ్యక్షులు అయినంపూడి శ్రీదేవి, కేంద్రమంత్రి ప్రతినిధి పేరాల మోహన్, బ్యాంకు అధికారులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచి కొల్లాటి కనకదుర్గ, హెచ్ యం యం.డి. ఇబ్రాహీమ్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సి. హెచ్. నరసింహాస్వామి, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, విద్యార్థిని,విద్యార్థులు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

**గర్వకారణం**

మన్ కీ బాత్ 129వ ఎపిసోడ్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన నరసాపురం లేస్ పరిశ్రమ, లేస్ పని చేసే మహిళల గురించి గర్వంగా ప్రస్తావించడం మన జిల్లాకు ఎంతో గర్వకారణం.భారత ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగంలో నరసాపురం మహిళలు తమ చేతివృత్తి ద్వారా తయారు చేసే లేస్ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది లోకల్ ఫర్ వోకల్ అనే నినాదానికి ఒక చక్కని ఉదాహరణ అని కొనియాడారు. 250 గ్రామాలలో లక్షలాది మంది గ్రామీణ మహిళలు ఈ కళ ద్వారా స్వయం ఉపాధి పొందుతూ, ఆర్థికంగా ఎదగడం పట్ల ప్రధాని ప్రశంసలు కురిపించారు. మహిళలు ఇలాంటి పురాతన కళలను కాపాడుకుంటూ వృత్తిలో రాణించడం దేశానికి గర్వకారణమని చెప్పారు. ఇక్కడ తయారైన 500 రకాల క్రోచెట్ లేస్ ఉత్పత్తులు విదేశాలకు కూడా ఎగుమతి అవుతున్నాయని, ఇది భారతీయ సంస్కృతి, నైపుణ్యాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్తోందని ప్రధాని పేర్కొన్నారు.






## కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ తో సీఎం చంద్రబాబు భేటీ

**అమరావతి, డిసెంబర్ 28 కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లా పర్యటన ముగించకుని గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తో సీఎం చంద్రబాబు ఆదివారం మర్యాద పూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు**

నరసాపురం లేస్ పరిశ్రమకు ఇటీవల %+×% ట్యాగ్ (%+వశీస్త్రతీఘజూష్ట్రఉఎఘ్రీ ×అఎఉఎఘ్ఉశీఅ%) కూడా లభించిన నేపథ్యంలో, ప్రధాని ప్రసంగంలో నరసాపురం లేస్ మహిళల కోసం ప్రస్తావించడం స్థానికలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. నరసాపురం లెస్ అభివృద్ధికి గత సంవత్సర కాలంగా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఎంతో కృషి చేశారు.పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం పెద్దమైన వానిలంక గ్రామంలో పలు కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ మనకి బాత్ కార్యక్రమాన్ని స్వయంగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమ శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, పశ్చిమగోదావరి జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, పాల్గొన్నారు.

# కూటమి పాలనలో నిలువెత్తు నిర్లక్ష్యంలో ఆలయాలు

(మొదటిపేజీ తరువాయి )

**తిరుమలలో వరుస అపచారాలు..**

తిరుమలలో అధికారులు, విజిలెన్స్ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయింది. టీటీడీ పాలక మండలిలో ప్రాతినిధ్యం వహిస్తున్న ఓ సభ్యుడు ఏకంగా మహాద్వారం గుండా వెళ్లాలని అక్కడున్న సిబ్బందితో గొడవపడి నానా రాద్ధాంతం చేశారు. మరోవైపు టీటీడీకి చెందిన గోశాల నిర్వహణ దారుణంగా మారింది. అక్కడ తొలిసారిగా దాదాపు 190 గోవులు మరణించడం అత్యంత బాధాకరం. అదే విషయాన్ని వైయస్సార్సీపీ నాయకులు ఎత్తి చూపితే.. వారి మీద తప్పుడు కేసులు బనాయించే ప్రయత్నం చేశారు. కానీ అదే టీటీడీ పాలకమండలి సమావేశంలో గోశాల నిర్వహణ కష్టంగా ఉందని చర్చించడం ద్వారా
మేం చెప్పిన అంశం నిజమేనని రుజువైంది. మునుపెన్నడూ లేని విధంగా చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం టీటిడీని రాజకీయ విమర్శలకు వేదికగా దుర్వినియోగం చేస్తోంది.

ఈ ఏడాది ఏప్రిల్ 12న వసంతోత్సవంలో భాగంగా అర్చక స్వాములు స్వామివారికి నైవేద్యం తీసుకెళ్తున్న సమయంలో స్వామివారి గేటు తాళాలు మూసివేయడంతో స్వామివారి నైవేద్య సమర్పణ 15 నిమిషాలు ఆలస్యమైంది. ఇది ఘోరమైన అపచారం. పాలకమండలి పాలనా, నిర్వహణ వైఫల్యానికి, ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం. అసలు తిరుమలలో వ్యవస్థ పని చేస్తుందా? లేదా? అన్న సందేహం కలిగేలా వ్యవహరిస్తూ కొంతమంది చెప్పులు వేసుకుంటూ వైకుంఠం క్యూ కాంప్లెక్ లోకి వెళ్తున్న ఘోర తప్పిదాలు జరుగుతున్నాయి. అయినా ప్రభుత్వం హిందూధర్మ పరిరక్షణకు తీసుకున్న చర్యలు మాత్రం శూన్యం.

? దేవాలయాల్లో వరుస అపచారాలు..

కూటమి ప్రభుత్వం తరహాలో వైయస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో ఏరోజూ ఇలా జరగలేదు. కానీ 18 నెలల పాలనలో కూటమి ప్రభుత్వం నిత్యం దేవుళ్లని, హిందూ ధర్మాన్ని అడ్డుపెట్టుకుని దేవుడితో రాజకీయాలు చేస్తోంది. చంద్రబాబు ప్రభుత్వ వైఫల్యాలు కొట్టిచ్చినట్లు కనిపిస్తున్నాయి. సాక్షాత్తూ సుప్రీంకోర్టు స్వయంగా తిరుమల తిరుపతి దేవస్థానాన్ని రాజకీయ వేదిక చేయెద్దని రాష్ట్ర ప్రభుత్వానికి అక్షింతలు వేసినా.. చంద్రబాబు ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదు. టీటీడీకి సంబంధించిన వ్యవహారాలను సక్రమంగా నిర్వహించడంలో విఫలమైన కూటమి ప్రభుత్వం.. లడ్డూ తయారీ నెయ్యిలో లేని కల్తీ జరిగిందని సిట్ దర్యాప్తు వేసి.. రాజకీయ కక్ష సాధింపు చర్యలకు దాన్ని వాడుకుంటోంది.

అదే విధంగా కాశీనాయన క్షేత్రంలో గోశాల, అన్నదాన సత్రం, భక్తుల విశ్రాంతి భవనాలను టైగర్ రిజర్వ్ జోన్ లో ఉందని.. అత్యంత అమానుషంగా బుల్‌డోజర్లతో కూలగొట్టారు. కోట్లాది మంది హిందూ భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించారు. వైయస్.జగన్ హయాంలో అయితే ఇదే కాశీనాయన క్షేత్రానికి సంబంధించి అటవీ భూముల నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్ర అటవీ శాఖ మంత్రికి లేఖ రాశారు. కూటమి ప్రభుత్వానికి, వైయస్.జగన్ ప్రభుత్వానికి ఇదే తేడా.

వైయస్.జగన్ హాయంలోనే పరకామణి కోసం అత్యాధునిక వసతులతో కొత్త భవనాన్ని నిర్మించారు. కాబట్టే పరకామణి చోరీ వ్యవహారం బయటపడింది. అయితే ఈ కేసులో మాజీ ఏవీఎస్ సతీష్ వేధింపులకు ఎవరు కారణం?, ప్రభుత్వ వేధింపులు కాదా? ఆంధ్రప్రదేశ్ లో ఉన్న దేవాలయాల నిర్వహణ అత్యంత అధ్వాధ్నాంగా తయారైంది.

కేవలం టీటీడీ, కాశీనాయన క్షేత్రాల్లోనే కాకుండా.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని అలయాల్లోనూ ఇవే అపచారాలు జరుగుతూనే ఉన్నాయి. 01%-05-%2025న సింహాచలం దేవస్థానంలో గోడకూలి 7 మంది సజీవసమాధి అయితే దానికి ఎవరు బాధ్యత వహించారు? ఎవరి మీద చర్య తీసుకున్నారు? పర్వదినాన దర్శనానికి వచ్చిన భక్తులు ప్రభుత్వ చేతగానితనం, నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పేతే ఎవరు జవాబూదారీతనం?

రాష్ట్రంలోని పుణ్యక్షేత్రాల్లో అసాంఘిక కార్యకలాపాలకు విపరీతంగా పెరిగిపోతున్నా.. పట్టించుకునే నాధుడు లేకుండా పోతుంది. కోడిగుడ్లు తినడం, మద్యపానం, పేకాట వంటివి అష్టాదశ శక్తిపీఠ శ్రీశైలంలో విపరీతంగా పెరిగిపోయాయి. పైగా కూటమి ఎమ్మెల్యే తప్పతాగి, స్వయంగా అటవీశాఖ సిబ్బంది మీద దాడులకు దిగడమేనా సనాతన ధర్మం.

ఈ ఏడాది మే 18న శ్రీకాకుళం జిల్లా గార మండలం కళింగపట్నం అద్దేపల్లిపేటలో కోదండరామాలయంలో ఘోర అపచారానికి పాల్పడ్డారు. కల్కి, బలరాముడు, శ్రీరాముడు, శ్రీకృష్ణుడి విగ్రహాలను ధ్వంసం చేసి పక్కన పడేశారు. నిందితులను ఇంతవరకు పట్టుకోలేదు, దాని మీద ఎలాంచి చర్యలు లేవు.

ఈ ఏడాది నవంబరు 11న కాశీబుగ్గలో కార్తీక ఏకాదశి నాడు భక్తులు భారీగా వస్తారని తెలిసినా.. కనీస పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేయలేదు. వేలాదిమంది భక్తులు దర్శనానికి రావడంతో తొక్కిసలాట జరిగి 9 మంది చనిపోయారు. గుడికి వెళ్తే తిరిగిప్రాణాలతో వస్తామో? రామో? అన్న పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది. అలాగనే పక్కనే ఉన్న శ్రీకూర్మంలో సరైన నిర్వహణ లేకపోవడం వల్ల... నక్షిత్ర తాబేళ్లు చనిపోతే కనీసం పోస్టుమార్టమ్ కూడా నిర్వహించకుండా ఈవో కార్యాలయం వెనుక వాటిని తగలబెట్టారు. ఇవన్నీ మీ పరిపాలనకు మచ్చుతునకలు.

రామతీర్థంలో శ్రీరాముడి తల నరికిన వ్యక్తికి ప్రభుత్వ నిధుల నుంచి రూ.5 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఇచ్చారా? లేదా? ఈ రకమైన కార్యక్రమాలు చేస్తుంది. 2024%-%25 లో హిందూ ధర్మాన్ని కూటమి ప్రభుత్వం ఎంతటి దుస్థితికి దిగజార్చిందనడానికి ఇవన్నీ ఉదాహరణలు మాత్రమే.

తిరుపతిలో తొక్కిసలాటలో గతేడాది 6గురు చనిపోయారు. దానికి కారణమైన అధికారులను మరలా అదే స్థానంలో నియమించారు. రెండు రోజుల క్రితం 24, 25 తేదీల్లో మరలా తొక్కిసలాట జరిగింది. మీకు అనుకూలంగా పని చేసే అధికారులు తప్పు చేసినా వారి మీద చర్యలు ఉండవన్నది స్పష్టమవుతోంది. సదావర్తి భూములను వేద పండితుల పోషణ కోసం ఇచ్చారు. అని అన్యాక్రాంతం కాకుండా వైయస్సార్సీపీ ప్రభుత్వం కాపాడింది. ఇవాళ కూటమి ప్రభుత్వంలో భక్తుల కానుకులు వేసిన హుండీలకు కూడా భద్రత లేదు. అహోబిలంలో రూ.20 లక్షలు భక్తులు వేసిన కానుకలని స్థానిక ఎమ్మెల్యే మనుషులు కైంకర్యం చేస్తే.. కనీసం కేసు కూడా పెట్టలేదు. దేవాలయాల్లో పెరిగిన రాజకీయ జోక్యానికి ఇదే నిదర్శనం. ఆలయాల్లో చొరబడి రాజకీయజోక్యంతో నాశనం చేస్తున్నారు.

వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామిని చిన్నతిరుపతిగా పేరు గాంచింది. 19%-11-%2025న హుండీ లెక్కింపుల్లో వాసంశెట్టి శ్రీనివాసరావు... మంత్రి వాసంశెట్టి సుభాష్ సిఫారసుతో వచ్చి.. డబ్బులు దొంగతనం చేస్తే కేసు పైలు చేశారు. దీని మీద కూటమి నేతలు నోరు మెదపరు. ఇవన్నీ ఈ ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అరాచకాలు.

ఇవీ కూటమి ప్రభుత్వ ఘనతలు:

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అలయాల్లో భక్తులకు కనీస సౌకర్యాలు లేవు. వారి భద్రతకు చర్యలు తీసుకోకుండా.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, దేవాదాయధర్మాదాయ శాఖ అధికారులు భక్తుల ప్రాణాలను గాల్లో వదిలేసింది.

రాష్ట్రంలో వివిధ ఆలయాల నిర్వహణ కోసం, వేదపండితులు పోషణ కోసం దేవాలయాలకు భూములిస్తారు. అయితే ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఒక జీవో ప్రకారం ఆలయాల భూములను తమకు తూచినట్లు, టెండర్లు లేకుండానే తమకు నచ్చిన వారికి కట్టబెట్టే విధంగా జీవో జారీ చేసింది. ఇది ఏ మేరకు ధర్మం? వైయస్.జగన్ హయాంలో ఒక ఆర్డినెన్స్ తీసుకొచ్చి దేవాదాయ భూములు అన్యాక్రాంతం కాకుండా చూశారు. కానీ ఈ ప్రభుత్వం వాటిని దోచిపెట్టే పని చేస్తోంది.

రాష్ట్రంలో రెండో అతిపెద్ద దేవస్థానం అయిన.. విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో.. 70 వేల మంది భక్తులున్న ఆలయంలో 3 నుంచి 4 గంటల పాటు కరెంటు సరఫరా నిలిపివేసారంటే ఈ ప్రభుత్వ అసమర్థత ఏంటో అర్థం అవుతుంది. ఇంతకంటే దుర్మార్గం ఉంటుందా? దేవాదాయ, ధర్మాదాయ మరియు విద్యుత్ శాఖలకు మధ్య ఉన్న సమన్వయలోపానికి ఇదే నిదర్శనం. ప్రభుత్వ అసమర్థ పాలనకు తార్కాణం. అనంతపురం సింగనమలలో ఫుట్ పాత్ మీద సిరి రమణ అనే ఒక అర్చకుడు ఆందోళనకు దిగాడు. 150 ఏళ్లుగా వంశపారపర్యంగా ఆలయ అర్చకత్వం చేస్తుంటే.. వారిని గుడి నుంచి గెంటేస్తే.. పోలీసులకు ఫిర్యాదు చేసినా, కలెక్టర్ కు అర్జీ ఇచ్చినా పట్టించుకోకపోవడం అత్యంత అమానుషం.

ద్వారకా తిరుమలలో సైతం ప్రభుత్వ అసమర్థ నిర్వహణ వల్లే గోవులు చనిపోతే.. దాని మీద ఇంతవరకు చర్యలు లేవు. కూటమి పాలన వచ్చిన తర్వాత విశాఖపట్నం వేదికగా పెద్ద మొత్తంలో గోమాంసం విదేశాలకు ఎగుమతి అవుతుంది. హిందూ సమాజానికి జరుగుతున్న అతిపెద్ద ద్రోహం ఇది. బాపట్ల ఎమ్మెల్యే సన్నిహితుడు గోడౌన్ లో పట్టుబడినా చర్యలు శూన్యం. తూతూ మంత్రంగా ఇద్దరిని అరెస్టు చేసి చేతులు దులుపుకున్నారు. కర్నూలులో లే అవుట్ కి అడ్డంగా ఉందని అలయ గోడ కూల్చి వేసిన ఘటన చోటు చేసుకుంది.

ఇంకా టీడీపీ ఎమ్మెల్యే ఒకరు బహిరంగంగా భగవద్గీతను అవమానించారు. ఎన్టీఆర్ జిల్లా నారికంపాడులో ఆలయానికి చెందిన 28 ఎకరాలను 22%-%ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించమని హైకోర్టు ఆదేశిస్తే, మొత్తం 1036 ఎకరాలను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని ప్రభుత్వం జిల్లా రిజిస్ట్రార్‌కు లేఖ రాసింది. అంటే కోర్టు ఆదేశాన్ని చూపి, మొత్తం భూమిపై కన్నేసి.. అలా ఆలయ ఆస్తుల రిజిస్టర్‌లో ఇనాం, ఎస్టేట్ భూములని చూపి, దాన్ని స్వాహా చేయడానికి కుట్ర చేశారు. ఆ భూమి ప్రస్తుత మార్కెట్ విలువ దాదాపు రూ.1000 కోట్లు. ? వైయస్.జగన్ హాయాంలో దేవాదాయశాఖలో సంస్కరణలు...

వైయస్.జగన్ హాయంలో అలయాల్లో అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. తిరుమలలో శ్రీవాణి పథకం ద్వారా భక్తులు దర్శనాలు చేసుకుంటే.. దానిపైనా విమర్శలు చేసి ఆనేక ఆరోపణలు చేశారు. ఆ పధకాన్ని ఎన్నికల ముందు రద్దు చేస్తామని ప్రకటించి.. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్నే కొనసాగిస్తున్నారు. అంటే వీరు చేసినవన్నీ అబద్ధపు ఆరోపణలనే తేలింది.మరోవైపు చంద్రబాబు హయాంలో గతంలో విజయవాడలో కూలగొట్టిన ఆలయాలన్నింటినీ వైయస్.జగన్ ప్రభుత్వ హయంలో తిరిగి నిర్మించారు. అసలైన హిందూ పరిరక్షకులు ఎవరన్నది రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని మల్లాది విష్ణు స్పష్టం చేశారు

## సునీల్ కుటుంబానికి ప్రభుత్వ సహకారం పూర్తిస్థాయిలో అందిస్తాం : రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి



తెనాలి డిసెంబరు 28 ( లక్ష్యం న్యూస్ డెల్టా బ్యూరో ) విద్యుత్ ఘాతానికి గుర్రై మృతి చెందిన అట్లూరి సునీల్ కుటుంబానికి ప్రభుత్వ సహకారం పూర్తిస్థాయిలో అందిస్తామని, రేపల్లె ఆర్డీవో ఎస్. రామలక్ష్మి అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక తెనాలి ప్రభుత్వాసుపత్రి మార్చురీ వద్దకు వచ్చి మృతుడు అట్లూరి సునీల్ బంధువులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని చెప్పారు. సంఘటన చాలా దురదృష్టకరమైనదని, తండ్రి కొడుకులు మృతి చెందడం, అత్యంత బాధాకరమైన విషయమని, అన్నారు. సునీల్ కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఎంత సహాయం చేయాలో అంత చేస్తామని,ఎలాంటి ఆటంకాలు కలగకుండా 15 రోజులలో అందిస్తామని, అన్నారు. విద్యుత్ శాఖ బాపట్ల జిల్లా ఎస్.ఇ. జి. ఆంజనేయులు వేమూరు తహసిల్దార్ బి.సుశీల. వేమూరి ఎస్.ఐ. జి శ్రీనివాసరావు ఆమె వెంట ఉన్నారు. పోస్ట్ మార్టం అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు, ఆదివారం సాయంత్రం అంత్యక్రియలు పూర్తి చేశారు.

# నగరంలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



**గుంటూరు డిసెంబర్ 28 (లక్ష్యం న్యూస్ )**
:రానున్న 50 ఏళ్ల వరకు గుంటూరు నగరంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ఈ.ఎల్.ఎస్.ఆర్ ల నిర్మాణం చేపడుతున్నామని కేంద్ర గ్రామీనాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ల శాఖ సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలోని బి.ఆర్ స్టేడియం నందు 4.60 కోట్ల ఖర్చుతో 1590 కిలో లీటర్ల సామర్ధ్యం కలిగిన ఈ.ఎల్.ఎస్.ఆర్ (ఎక్జిస్టింగ్ ఎలివేటేడ్ లెవెల్ సర్విస్ రిజర్వాయర్) నిర్మాణానికి మరియు యన్.జి.ఓ కాలనీలో 1 కోటి రూపాయల వ్యయంతో అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మించడానికి కేంద్ర మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మహమ్మద్ నసీర్, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గళ్ళా మాధవి, ఎ.పి.ఐ.డి.సి చైర్మన్ డేగల ప్రభాకర్, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాల రావు, ఎ.పి.హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ బాషా, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్లతో కలిసి శంకుస్తాపన చేశారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, ఆదివారం త్రాగు నీటి సరఫరా మెరుగుదలకు ఈ.ఎల్.ఎస్.ఆర్, మెరుగైన ఆరోగ్యం అందించేందుకు యు.పి.హెచ్.సి ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశామన్నారు. గతంలో నిర్మాణం జరిగిన ఈ.ఎల్.ఎస్.ఆర్ లు రూఫ్ తక్కువ మందంతో ఉండటం, ప్లస్టింగ్ చేయకపోవడం వలన నగరంలోని ఎక్కువ ఈ.ఎల్.ఎస్.ఆర్ లు మరమ్మతులకు గురయ్యయన్నారు. ప్రస్తుతం నిర్మించే ఈ.ఎల్.ఎస్.ఆర్ లు 15 సెంటీమీటర్ల మందంతో రూఫ్, ఇన్నైడ్ ప్లాసింగ్ లతో 50 ఏళ్ల వరకు చెక్కు చెదరకుండా ఉండేలా నిర్మాణం చేయనున్నామన్నారు. కాంట్రాక్టర్లు టెండర్ కంటే తక్కువ అమౌంట్ కోడ్ చేసి, నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించుట లేదని గమనించుట జరిగిందని, అధికారులు నిరంతర పర్యవేక్షణ చేసి నాణ్యత పాటించేలా చూడాలన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గళ్ళా మాధవి చొరవతో నూతన యు.పి.హెచ్.సి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, ఈ నిర్మాణం వలన సదరు ప్రాంత ప్రజలకు ఆరోగ్య వసతి మేరుగౌతుందన్నారు.మేయర్ మాట్లాడుతూ, శంకుస్తాపన చేసిన ఈ.ఎల్.ఎస్.ఆర్, యు.పి.హెచ్.సి నిర్మాణ పనులను వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. పనుల్లో నాణ్యత పాటిస్తూ, గుంటూరు నగరానికి స్వచ్ఛమైన సమగ్రంగా త్రాగు నీటిని అందించేలా కృషి చేస్తామన్నారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ చొరవతో అమృత్ 2.0 లో గుంటూరు నగరానికి నీటి సరఫరా పనులకు మంజూరైన రూ.360 కోట్లకు సంబంధించి టెండర్ దశలో ఉన్నాయన్నారు. కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలోని ప్రతి ప్రాంతానికి త్రాగు నీటిని మెరుగ్గా అందించడానికి ప్రణాళికాబద్దంగా కృషి చేస్తున్నామన్నారు. త్రాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత దృష్ట్యా నగర పాలక సంస్థ జనరల్ ఫండ్ నుండే ఈ.యల్.యస్.ఆర్ ల నిర్మాణం చేస్తున్నామన్నారు. ఇప్పటికే గత వారం రెండు ప్రాంతాల్లో, ఈ వారం ఒకటి ఈ.యల్.యస్.ఆర్ లు నిర్మాణం చేయుటకు శంకుస్తాపన జరిగిందని, నిర్మాణ పనులు వేగవంతం చేయుటకు చర్యలు తీసుకుంటామన్నారు.

తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ, తూర్పు నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న ఈ.ఎల్.ఎస్.ఆర్ లు శిధిలావస్తకు చేరి పూర్తి స్తాయిలో త్రాగు నీటి సరఫరా అందించడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే నూతన ఈ.ఎల్.ఎస్.ఆర్ ల నిర్మాణాలు చేపడుతున్నామని, త్వరలో ఆర్.టి.సి కాలని లో కూడా ఈ.ఎల్.ఎస్.ఆర్ నిర్మాణం కు శంకుస్తాపన చేస్తామన్నారు. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు మాట్లాడుతూ, పశ్చిమ నియోజక వర్గ ప్రజలకు మెరుగైన ఆరోగ్య వసతులు కల్పించుటలో భాగంగా నూతన యు.పి.హెచ్.సి లు కావాలని ఈ ఏడాది ఏప్రిల్ నెలలో వైద్య ఆరోగ్య శాఖా మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీలను కోరామన్నారు. వారు తక్షణం స్పందించి పి.యం యోజన 15 వ ఫైనాన్స్ నిధుల్లో యు.పి.హెచ్.సి నిర్మాణం కు రూ. 1 కోటి నిధులు మంజూరు చేశారన్నారు. సమావేశం నందు కార్పొరేటర్లు షేక్ మీరావలి, పడాల సుబ్బారెడ్డి, ఈరంటి వరప్రసాద్, యల్లావుల అశోక్, సంకూరి శ్రీనివసరావు, ఇంచార్జ్ యస్.ఈ సుందర్రామి రెడ్డి, రేట్ పెయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణ రెడ్డి, నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగాలు ఇవ్వకుంటే
# ఆత్మహత్యలే శరణ్యం




**గుంటూరు డిసెంబర్ 28 (లక్ష్యం న్యూస్)**
రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు ఇవ్వకుంటే నిరుద్యోగ యువతకు ఆత్మ హత్యలే శరణ్యం అని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు తెలిపారు.జాబ్ క్యాలెండర్ ప్రకటించాలనికోరుతూ కొత్తపేట సిపిఐ కార్యాలయం నుండి భగత్ సింగ్ సర్కిల్ వరకు ర్యాలీ సాగించారు.ఉద్యోగాలు ఇవ్వకుంటే ఆత్మహత్యలే శరణ్యం అంటూ యువత ,మెడకు ఉరితాళ్ళు బిగించుకొని బిక్షాటన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పరుచూరి రాజేంద్ర బాబు మాట్లాడుతూ ఎన్నికల హామీలు గాలికొదిలి, పదవుల పంపకాల్లో కూటమి ప్రభుత్వం మునిగిపోయిందని , ఎన్నికల వాగ్దానాలు నిలబెట్టుకోవాలని నిరుద్యోగ భృతి 3000 ఇవ్వాలనీ, జనవరి 1న జాబ్ క్యాలెండర్ ప్రకటించాలనీ డిమాండ్ చేశారు.
ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతను మభ్యపెట్టేందుకు పెద్ద పెద్ద హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల హామీల అమలును పూర్తిగా పక్కనపెట్టి రెడ్ బుక్ పాలన సాగుతోందని,ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి3000 అందిస్తామని, ప్రతి సంవత్సరం జనవరి 1న జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు నిరుద్యోగ భృతి అమలుపై ఎలాంటి ప్రకటన లేదు, జాబ్ క్యాలెండర్ గురించిన చర్చే లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు.రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురు చూస్తుంటే, కూటమి ప్రభుత్వం మాత్రం యువత భవిష్యత్తు గురించి పట్టించుకోకుండా తమ పార్టీ నేతలకు డైరెక్టర్, చైర్మన్ వంటి లాభదాయక పదవులు పంచడంలో బిజీగా ఉందన్నారు.%ూ౯ఖీ% జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ వలి మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలకు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు పూర్తిగా విరుద్ధమన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వం, కనీసం జీవించేందుకు అవసరమైన నిరుద్యోగ భృతిని కూడా ఇవ్వకపోవడం వల్ల యువత జీవితం దుర్భరంగా మారిందని అన్నారు. చదువులు పూర్తి చేసి, అర్హతలు ఉన్నా ఉద్యోగాలు లభించక, కుటుంబాలపై భారంగా మారుతున్న పరిస్థితిని ప్రభుత్వం కావాలనే పట్టించుకోవడం లేదని ఆరోపించించారు.ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా, నిరుద్యోగ యువత దయనీయ పరిస్థితిని ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో %ూ౯ఖీ% ఆధ్వర్యంలో మెడకు ఉరితాళ్ళు బిగించుకొని భిక్షాటన కార్యక్రమం నిర్వహించామన్నారు.జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల వల్ల నిరుద్యోగ యువత బ్రతుకులు భిక్షాటనస్థాయికిదిగజారుతున్నాయన్న సంకేతంగా ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.
ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి,ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే నిరుద్యోగ భృతి అమలు చేయాలని,ఎలాంటి ఆలస్యం లేకుండా జనవరి 1న జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని,ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని%ూ౯ఖీ% గా డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా తన వైఖరి మార్చుకోకపోతే, నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు, ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు చిన్న బోతుల శ్రీను, నాయకులు అరుణ్, ఖాసీం వలి, ఖాదర్ వలి, %ూ×ూఖీ% నగర అధ్యక్ష కార్యదర్శులు సాయి,బన్నీ,నాయకులు అజయ్ అమర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నేడు దేశంలో విస్తృతమైన పేదరికాన్ని ఉత్పత్తి చేస్తుంది.

**- ప్రజల హక్కులు జీవనోపాధి బిజెపి పాలన హరించి వేస్తోంది.**
**- బిజెపి పాలన ప్రజా జీవితం నుండి క్రమంగా పక్కకు జరిగి కార్పొరేట్ల వైపు చేరుతోంది.**
**- బిజెపి పాలన పార్లమెంటరీ అరాచక వాదాన్ని ప్రవేశపెడుతోంది.**
**- వ్యక్తులు వేరైనా టిడిపి, వైసిపి, జనసేన వైఖరులు బిజెపి అనుకూలమైనవే.**
**- సామాజిక న్యాయం, సమానత్వం, గౌరవం ప్రజలకు లేకుండా చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వాలు.**
**- ప్రగాఢమైన దేశభక్తి కార్మిక వర్గానిదే సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు,జి.చంద్రశేఖర్**




కడప బ్యూరో డిసెంబర్,28 (లక్ష్యం న్యూస్): కడప స్థానిక ఉపాధ్యాయ భవనం నందు సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) కడప జిల్లా కమిటీ విస్తృత సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగింది.సమావేశాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు,జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ సిఐటియు 18వజాతీయ మహాసభలు విశాఖపట్నంలో ఈనెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరుగుతున్న సందర్భంగా జిల్లాలోని కార్మిక వర్గం వందలాదిమంది విశాఖపట్నం లో ఈనెల 4వ తేదీ జరిగే బహిరంగ సభకు తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. దేశంలో కార్మిక వర్గం ప్రగాఢమైన దేశభక్తితో దేశ పురోగతికి ఒకవైపు శ్రమిస్తుంటే రెండవ వైపు నేడు దేశంలో విస్తృతమైన పేదరికాన్ని బిజెపి ప్రభుత్వం ఉత్పత్తి చేస్తుందని ఆరోపించారు. బిజెపి పాలన ప్రజల హక్కులు జీవనోపాధిని హరించి వేస్తోందని విమర్శించారు. మోడీ కేంద్ర క్యాబినెట్ ప్రజా రాజకీయ జీవితం నుండి క్రమక్రమంగా ప్రక్కకు జరిగి పార్లమెంటరీ అరాచక వాదాన్ని ప్రవేశపెడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా కాకుండా ఆడియన్స్ రూపంలో నియంతృత్వ పద్ధతిలో బిల్లులు ప్రవేశపెట్టి చట్టాలు చేస్తోందని, కార్పొరేట్ల వైపుకు చేరుతోందని ఎద్దేవ చేశారు. సామాజిక న్యాయం సమానత్వం గౌరవం ప్రజలకు లేకుండా చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వాలకు కార్మిక వర్గం ప్రజా పోరాటాలతో గుణపాఠం నేర్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో టిడిపి వైసిపి జనసేన వైఖరులు బిజెపి అనుకూలమైనవేనని వ్యక్తులు మాత్రమే వేరని గుర్తు చేశారు. ప్రగాఢమైన దేశభక్తి కార్మిక వర్గానికి సొంతమని వారు పునరుద్ఘా ఘాటించారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహార్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.లక్ష్మీదేవి సిఐటియు జిల్లా కార్యదర్శులు కే.సత్యనారాయణ ఎన్.భైరవ ప్రసాద్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సాల్మన్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు విజయ్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్రారెడ్డి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకుల రవి ప్రకాష్, సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయులకు పెద్దపీట..

**- ఉపాధ్యాయుల పని భారం తగ్గించిన కూటమి ప్రభుత్వం**
**- మాజీ ఎమ్మెల్సీ. గుండుమల తిప్పేస్వామి..**
**మడకశిర డిసెంబర్ 28, లక్ష్యం న్యూస్..**




మడకశిర పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథిగృహం లో ఆదివారం ఉపాధ్యాయులు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఫెడరేషన్ 4వ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మడకశిర నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల యొక్క సమస్యల గురించి అర్ధరాత్రి వచ్చి తలుపు తట్టిన వెంటనే వారి సమస్యలను పరిష్కరించి వారికి అండగా నిలబడతామన్నారు గతంలో మడకశిర నియోజకవర్గం లో ఉన్న ఉపాధ్యాయుల కోసం మడకశిర పట్టణంలో ఉపాధ్యాయ భవన నిర్మాణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు తాను జిల్లా పరిషత్ చైర్మన్ గా పని చేసిన సమయంలో జీరో వన్ జీరో హెడ్ ద్వారా ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వడం గురించి ప్రభుత్వానికి సలహా సూచనలు చేశామన్నారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉపాధ్యాయుల పని భారాన్ని తగ్గించి ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వడం జరిగింద న్నారు.గతంలో జగన్మోహన్ రెడ్డి ఉపాధ్యాయులను మ%శీ%దు షాపుల దగ్గర కాపలా పెట్టడం జరిగిందని అలా కాకుండా కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయులను కేవలం పాఠశాలలో బోధించడానికి మాత్రమే పరిమితం చేసే విధంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేయడం జరిగిందన్నారు.పాఠశాలలో రాజకీయాలకు తావు లేకుండా మంచి ఆహ్లాద కరమైన వాతావరణంలో ఉపాధ్యాయులు విద్యార్థులు మాత్రమే ఉండే విధంగా విధివిధానాలు కూటమి ప్రభుత్వంలో రూపొందించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులకు ఉన్న సమస్యల గురించి తమ దృష్టికి తీసుకొస్తే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మడకశిర మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టిడిపి సీనియర్ నాయకులు
## దామర్ల రాజుకి ఘన సత్కారం



**మంగళగిరి డిసెంబర్ 28 ( లక్ష్యం న్యూస్)**
మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు దామర్ల రాజు కి గుంటూరు జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులైన శుభ సందర్భంగా వారికి మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆకురాతి నాగేంద్రం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకురాతి నాగేంద్రం మాట్లాడుతూ దామర్ల రాజు . కుటుంబం తెలుగుదేశం పార్టీకి ఆవిర్భావం నుంచి ఎన్నో సేవలు పార్టీకి అందించారని రెండు పర్యాయాలు మున్సిపల్ కౌన్సిలర్ గా ఒక పర్యాయం పట్టణ అధ్యక్షులుగా పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు అప్పటి వైసిపి పార్టీ దాష్టిక పాలనను ఎదిరించి ఎన్నో కేసులు తనపై మోపిన కూడా మొక్కవోని దీక్షతో ముందుకు పార్టీని నడిపించిన నిబద్ధత కలిగిన నిజాయితీ కలిగిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా వారు నిలుచుని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరికీ కూడా ఎంతో మనోధైర్యాన్ని ఇస్తూ అప్పటి అధ్యక్షులుగా వారు పార్టీని నడిపించిన తీరు నారా లోకేష్ గారికి ఎంతో నచ్చి ఈరోజు వారిని గుర్తిస్తూ వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తూ పార్లమెంటరీ ఉపాధ్యక్షులుగా నియమించటం వారికి ఎంతో ఉన్నతమైన గుర్తింపుగా మేము భావిస్తున్నామని వారు మరింత ఉన్నతమైన పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూఈ యొక్క పదవిలో వారిని నియమించిన మంగళగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ప్రియతమ యువ నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు . నారా లోకేష్ బాబు గారికి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేకంగా మంగళగిరి తెలుగుదేశం పార్టీ తరఫున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కనకం రాజారావ్ మునగాల శ్రీనివాసరావు మాచర్ల శ్రీనివాసరావు కొల్లి వెంకటరమణ వానపల్లి రాజా కాదా సుధాకర్ రామరాజు తాత శ్రీనివాసు తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బాపట్ల చేరుకున్న గవర్నర్






బాపట్ల బ్యూరో డిశంబర్ 28 లక్ష్యం న్యూస్ :వ్యక్తిగత పర్యటన నిమిత్తంబాపట్ల జిల్లా పాండురంగపురం, ఓడరేవు, సూర్యలంక బీచ్ గోల్డెన్ సాండ్స్ చేరుకున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ . ఆదివారం మధ్యాహ్నం గోల్డెన్ సాండ్స్ కు చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కి పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికిన జాయింట్ కలెక్టర్ భావన. బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు,బాపట్ల ఆర్డీఓ పి.గ్లోరియా, డి యం %ఉ% హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ, డిఎస్పీలు రామాంజనేయులు, జగదీష్ నాయక్, తహశీల్దార్ షేక్ సలీమ, తదితరులు ఉన్నారు

# ఆర్టీసి లో ఔట్ సోర్సింగు ఉద్యోగులను విలీనం చేయండి



**గుంటూరు డిసెంబర్ 28 (లక్ష్యం న్యూస్,)**
ఆర్టీసీలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ ఉద్యోగులను, ఆర్టీసీ కార్పొరేషన్ సంస్థలో విలీనం చేయాలని ఆర్టీసీ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతరావు ,రాష్ట్ర నేతలు సుధీర్ కుమార్ ,గంగ ఆంజనేయులు డిమాండ్ చేశారు.మల్లయ్య లింగం భవనంలో ఆర్టీసి ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ గుంటూరు జిల్లా సమావేశము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లాలో ఆర్టీసీ అన్ని విభాగాలలో పని చేసే కార్మికులు అధిక సంఖ్య లో హాజరు అయ్యారు. జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ అన్ని డిపో ల కమిటీలతో జిల్లాల స్థాయి నాయకులతో సమావేశాన్ని గుంటూరు లో మల్లయ్య లింగయ్య భవన్ సిపిఐ కార్యాలయం వద్ద అవుట్సోర్సింగ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పినపాటి సుధీర్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.గంగాజనేయులు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ నాయక్, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ప్రసాద్ కుమార్ తదితర ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఏఐటియూసి జిల్లా సెక్రటరీ హనుమంతరావు గారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసి నందు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ సమస్యలను విన్నవించారు.ప్రధానంగా ఆర్టీసి నందు కాంట్రాక్టు వ్యవస్థ వలన రోజు రోజుకు కార్మికులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని, యాజమాన్యం %ఛ% లేబర్ డిపార్టుమెంటు నిర్ణయించిన జీతాలు రాష్ట్రమొత్తం మీద ఏ జిల్లాలో ఏ కార్మికుడికు అందుకొని పరిస్థితులుపై అధ్యయనం చేస్తూ, కాంట్రాక్ట్ వ్యవస్థను సమూలంగా రద్దు చేసి ప్రతి కార్మికుడికి యాజమాన్యం ద్వారా జీతాలు అందే విధంగా చేయాలని మొదలగు సమస్యల గురించి తెలిపారు. ప్రధానంగా ఆర్టీసి లో పనిచేస్తున్న సుమారు 8000 వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారు, ఈ కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి ఆర్టీసి మేనేజ్మెంటు ద్వారా డైరెక్టుగా బ్యాంకు అకౌంటుద్వారా జీతాలు చెల్లించేలా చూడాలని, కార్పొరేషన్ ఎంప్లాయిస్ గా పరిగణించాలని, విధుల్లో వుండే కార్మికుడికి ప్రమాదవశాత్తు ఏమైనా ఇంజూరి అయితే స్థానిక ఆర్టీసీ డిస్పెన్సరి హాస్పటిల్ లో వైద్యం అందేవిధంగా యాజమాన్యం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. . రానున్న రోజుల్లో లేబర్ చట్టాల ప్రకారం ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ వారికి రావల్సిన హక్కులపై రాష్ట్ర వ్యాప్త ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ ధర్నా లకు సిద్ధంగా వుండాలని పిలుపునిచ్చారు. హైర్ బస్సు డ్రైవర్లు మరియు ఆన్ కాల్ డ్రైవర్ కి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


శుభ్రపరస్తున్న సేవా సమితి సభ్యులు

మాచర్ల లక్ష్యం ప్రతినిధి :
శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ్రా కార్యక్రమంలో భాగంగా సాగర్ రోడ్ క్వారీ సమీపంలోని అంగన్వాడి ఆఫీస్ చుట్టూ ఉన్నటువంటి పిచ్చి చెట్లు, కంప చెట్లు తొలగించి, అంతా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా శ్రీరామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ గ్రీన్ మాచర్ల, స్వచ్ఛ మాచర్ల సంకల్పంతో ప్రతి ఆదివారం ఉదయం 7 గంటల నుండి 10:00 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఎక్కడ మాచర్ల పట్టణంలో అపరిశుభ్రంగా ఉంటుందో అక్కడ శ్రీరామకృష్ణ సేవాసమి సభ్యులు ఉంటారని గోవింద రెడ్డి తెలిపారు. పట్టణంలో అపరిశుభ్రంగా ఉంటే మాకు తెలియజేయగలరని, అంతేకాకుండా ఈ స్వర్ణాంధ్ర , స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో స్వచ్ఛందంగా ఎవరైనా పాల్గొనదలిస్తే మాతో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రుక్మిణి, సుందరమ్మ, శ్రీ రామకృష్ణ సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కాటూరి కొండమ్మ

తెనాలి డిసెంబర్ (లక్ష్యం న్యూస్)
కంచర్లపాలెంలోని కాటూరి ఆర్ట్ గ్యాలరీలో ఆదివారం 20 టన్నుల ఐరన్ స్క్రాప్‌తో రూపొందించిన 21.5 అడుగుల ఎత్తు 18 అడుగుల వెడల్పు గల ఆరు పలకల మండపంలో రాజసింహాసనంపై ఆసీనుడైన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని కాటూరి కొండమ్మ ఆవిష్కరించారు.
20 మంది నైపుణ్యం కలిగిన టెక్నీషియన్లతో ఆరు నెలల పాటు శ్రమించి ఈ కళాఖండాన్ని రూపుదిద్దామని శిల్పులు కళారత్న కాటూరి వెంకటేశ్వరరావు, కాటూరి రవిచంద్ర లు తెలిపారు.వేల సంఖ్యలో ఆటోమొబైల్ విడి భాగాలు, నట్లు, బోల్టు ,బేరింగ్స్, చైన్లు వంటి ఐరన్ స్క్రాప్ భాగాలను ఉపయోగించి ఈ శిల్పాన్ని రూపొందించామని వివరించారు. మండపంలోని స్తంభాలు గోపురం మరియు అలంకరణలన్నీ సంప్రదాయ భారతీయ శిల్పశైలిని ఆధునిక ఐరన్ స్క్రాప్ తో మేళవించి ప్రయోగాత్మకంగా ఈ విగ్రహాన్ని రూపొందించామని శిల్పకారులు తెలిపారు.
ఈ ఐరన్ స్క్రాప్ విగ్రహం కేవలం ఒక శిల్పం మాత్రమే కాకుండా రీసైక్లింగ్ ద్వారా సామాజిక సందేశాన్ని అందించే గొప్ప కళాఖండంగా నిలుస్తుందని, వ్యర్థంగా భావించే లోహాన్ని కళగా మలచి భారతదేశ చరిత్రలోని మహానీయుడైన చత్రపతి శివాజీ మహారాజ్‌ను స్మరించడమే ఈ శిల్పం యొక్క ప్రధాన లక్ష్యమని శిల్పులు పేర్కొన్నారు.
ఐరన్ స్క్రాప్ తో తయారు చేసిన విగ్రహం యావత్ భారత దేశంలో తమకు గుర్తింపు తీసుకొస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు శిల్పి కాటూరి వెంకటేశ్వర రావు.
ఈ సందర్భంగా కళారత్న అవార్డు గ్రహీత కాటూరి వెంకటేశ్వరరావు దంపతులు తమ సంస్థలో పనిచేస్తున్న 70 మంది కళాకారులను కుటుంబ సభ్యులతో సహా ఘనంగా సత్కరించారు.
ఇటువంటి క్రియేటివ్ శిల్పాలను మరిన్ని ప్రదర్శిస్తూ కాటూరి ఆర్ట్ గ్యాలరీని ఒక ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ఆశయం తమదని నిర్వాహకులు తెలిపారు.ఈ ప్రాంత ప్రజలు కళాభిమానులు తమ ఇంటికి వచ్చిన అతిథులతో కలిసి గ్యాలరీని సందర్శించి తమ ప్రయత్నాలను ఆశీర్వదించాలని మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు.
ఈ సందర్భంగా కాటూరి రవిచంద్ర మాట్లాడుతూ భారతీయ చరిత్ర వారసత్వం మరియు పర్యావరణ అవగాహనను సమన్వయం చేస్తూ ఐరన్ స్క్రాప్ ద్వారా రూపొందించిన ఈ శివాజీ మహారాజ్ విగ్రహం కాటూరి ఆర్ట్ గ్యాలరీకి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకు వస్తుందని ఆశాభావం వ్యక్తం



చేశారు.

# పేదలకు చీరల పంపిణీ


చీరలను పంపిణీ చేస్తున్న దృశ్యం

మాచర్ల లక్ష్యం ప్రతినిధి :
పట్టణ శివారులో ఉన్న లెప్రసీ కాలనీలో పేదలకు చీరలు పండ్లు పంపిణీ జరిగింది. పట్టణంలోని క్రైస్తవ దైవ సేవకులు పీటర్ పాల్, శంకర్,సువర్ణ సుందరి, అభిషేక్ దైవ సేవకులందరూ కలిసి స్థానికులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. వచ్చే నూతన సంవత్సర సందర్భంగా వీరి జీవితాలు మరింత వెలుగుగా ఉండాలని కోరుకున్నారు. వీరు నిజంగా నిరాశ్రయులని, వీరికి ఎటువంటి పని చేసుకునే అవకాశం లేనందున ప్రతి ఒక్కరు వీరి పట్ల దయా, ప్రేమ కలిగి ఉండాలని కోరారు. కుటుంబంలో పుట్టినరోజు తదితర శుభకార్యములు జరిగేటప్పుడు వీరికి సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, మల్లేష్, ప్రేమ్,ఉదరు, విజరు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులేమైనా యంత్రాలా...!

**–కమిషనర్ వైఖరిలో మార్పు రాకపోతే పోరాటం తప్పదు.**
**–యుటిఎఫ్ జిల్లా శాఖ హెచ్చరిక.**

కడప బ్యూరో డిసెంబర్, 28(లక్ష్యం న్యూస్):రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఉపాధ్యాయులను యంత్రాలుగా భావిస్తూ, నిరంతరం బోధనేతర కార్యక్రమాలతో విద్యా బోధనకు దూరం చేస్తూ వేధింపులకు గురిచేయడాన్ని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు.ఆదివారం ఉదయం కడప యుటిఎఫ్ భవన్ నందు జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు విద్యాశక్తి పేరుతో వందరోజుల ప్రణాళిక రూపొందించి, పండుగలు మరియు సెలవు దినాలలో పనిచేయమనడం పదవ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు పరీక్ష నిర్వహించి అదే రోజు సాయంత్రానికల్లా మార్కులు ఆన్లైన్లో నమోదు చేయాలని ఒత్తిడి చేయడం సరైనది కాదన్నారు.విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను వేధించడమే పనిగా పెట్టుకుని వెబెక్స్ మీటింగ్ ల ద్వారా ఎంఈఓలు, డివైఇఓ లు, డిఈఓ లపై ఒత్తిడి తెచ్చి తీవ్ర పదజాలంతో దుర్భాషలాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముస్తాబు కార్యక్రమం పేరుతో ఉపాధ్యాయులపై మరింత ఒత్తిడి పెంచుతూ వేధింపులకు గురిచేయటం తగదన్నారు. విద్యార్థులను పాఠశాలకు సిద్ధపరిచి పంపే బాధ్యతల నుండి తల్లిదండ్రులను మినహాయించి, ఉపాధ్యాయులకు ఆ బాధ్యత అప్పజెప్పడమేంటని వారు ప్రశ్నించారు.పాఠశాలకు విద్యార్థులకు సంబంధించిన బోధనను మినహాయించి మిగిలిన అన్ని పనులు ఉపాధ్యాయులే చేయాలనడం తల్లిదండ్రుల కనీస బాధ్యతలను ఉపాధ్యాయులే నిర్వర్తించాలని కమిషనర్ ఉత్తర్వులు ఇవ్వడం సబబు కాదన్నారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉపాధ్యాయులకు తగినంత సమయం కేటాయించి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించే ప్రణాళిక రూపొందించాలి కానీ ముస్తాబు బోధనేతర పనుల ద్వారా ఉపాధ్యాయుల బోధన సమయాన్ని హరించే విధంగా ప్రణాళికలు రూపొందించడం వెనుక ప్రభుత్వ విద్యా రంగాన్ని పతనావస్థకు తీసుకు వెళ్లే ఆలోచన ఉన్నట్లు భావించవలసి వస్తుందని తెలిపారు.ఉపాధ్యాయుల పట్ల, విద్యా శాఖలో పనిచేస్తున్న అధికారుల పట్ల మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ను తలదన్నేలా ప్రస్తుత కమిషనర్ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని, బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు.విద్యాశాఖ కమిషనర్ దుందుడుకు వైఖరి పట్ల మంత్రి నారా లోకేష్ మరియు ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని లేకపోతే భవిష్యత్తులో గత ప్రభుత్వానికి జరిగిన నష్టమే ఈ ప్రభుత్వానికి తప్పక జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి మరియు విద్యాశాఖ మంత్రి ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించి విద్యారంగంలో జరుగుతున్న పరిణామాలపై చర్చించాలని కోరారు. విద్యా శాఖ కమిషనర్ వైఖరిలో మార్పు రాకపోతే భవిష్యత్తులో యుటిఎఫ్ పోరాటాలకు సిద్ధమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్.నాగార్జునరెడ్డి, జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి,ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, వివిధ విభాగాల కన్వీనర్లు పాల్గొన్నారు.




# ప్రజారోగ్యానికే ప్రభుత్వ ప్రాధాన్యత

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి




**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో రూ. 28 లక్షల, 70 వేలు విలువ చేసే చెక్కులను 31 మంది లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.., ఆపత్కాలంలో ఆసరాగా నిలుస్తూ ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం ముఖ్యంగా పేదలకు బాసటగా ఉంటుందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి బుల్లెట్ లక్ష్యాన్ని ఛేదించాలి - ఎస్పీ

**ఒంగోలు బ్యూరో చీమకుర్తి డిసెంబర్ 28 లక్ష్యం న్యూస్**
– చీమకుర్తి ఫైరింగ్ రేంజ్ వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొన్న ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు.– ప్రతి ఒక్క బుల్లెట్ లక్ష్యాన్ని ఖచ్చితంగా ఛేదించే నైపుణ్యం పొందాలిపోలీసులు తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పూర్తి స్థాయి పరిజ్ఞానం పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఫైరింగ్ సాధన ప్రక్రియలో భాగంగా చీమకుర్తి జిల్లా ఫైరింగ్ రేంజ్ లో పోలీసు అధికారులకు నిర్వహించిన వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ సెషన్ ను ఆదివారం జిల్లా ఎస్పీ సందర్శించి అక్కడ జరుగుతున్న ఫైరింగ్ ప్రక్రియను పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఫైరింగ్ సాధన ప్రక్రియలో జిల్లా ఎస్పీ పాల్గొని, ఫైరింగ్ ప్రాక్టీస్ చేస్తున్న అధికారుల్లో ఉత్సాహం, మనోధైర్యాన్ని నింపారు. ఈ ఫైరింగ్‌లో ప్రతి అధికారి తప్పనిసరిగా పాల్గొని మంచి మెళకువలు నేర్చుకోవాలని, ఫైరింగ్‌కు సంబంధించి ఉన్న సందేహాలను నివృత్తి . ఫైరింగ్ రేంజ్‌లో క్రమశిక్షణ అత్యంత ప్రాముఖ్యత వహిస్తుందని, ఫైరింగ్ రేంజ్ అధికారుల సూచనల మేరకు అత్యంత జాగ్రత్తగా, ఏకాగ్రతతో ఫైరింగ్ చేయాలన్నారు. ప్రతి ఒక్క బుల్లెట్ లక్ష్యాన్ని ఖచ్చితంగా ఛేదించే నైపుణ్యం పొందాలని సూచించారు.కొత్తగా వచ్చిన ఆయుధాలపై పూర్తి స్థాయి తర్ఫీదు పొందుతూ, అత్యవసర పరిస్థితుల్లో ప్రజల, ప్రభుత్వ ఆస్తుల, ధన మరియు ప్రాణాల రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు అత్యంత కీలకమని, అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించి జిల్లా పోలీసు శాఖ ఉన్నతి సాధనలో ఎల్లప్పుడూ ముందడుగు వేయాలని సూచించారు.ఫైరింగ్ లో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులను అభినందించి, రివార్డ్స్ ప్రకటించారు. కార్యక్రమంలో దర్శి డీఎస్పీ లక్ష్మి నారాయణ, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ వి. వి.రమణ కుమార్, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, డిటిసి డిఎస్పీ జి.గురునాథబాబు, ఎఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, సీఐలు,ఆర్ఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఉత్తమ కార్యకర్త అవార్డు అందుకున్న పోపూరి లక్ష్మి



చిలకలూరిపేట డిసెంబర్ 28 (లక్ష్యం న్యూస్ ) :– తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మహిళ ప్రధాన కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ కోసం, పార్టీ గెలుపు కోసం కష్టపడి, మాజీ మంత్రి శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గెలుపులో అలుపెరుగని యోధురాలుగా, పని చేసిన పోపూరి లక్ష్మి ఉత్తమ కార్యకర్త అవార్డును దక్కించుకున్నారు. ఈ అవార్డును మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా పోపురి లక్ష్మి అందుకున్నారు. ఈ సందర్భంగా పోపూరి లక్ష్మి కి నియోజకవర్గంలోని మహిళా నాయకులు, నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,మహిళా నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల పక్షపాతి ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి - జిల్లా సోషల్ మీడియా సమన్వయకర్త వెంకట లక్ష్మణ్



మాచర్ల లక్ష్యం ప్రతినిధి :

బడుగు బలహీన, అణగారిన వర్గాల పక్షపాతిగా వారికి వెన్నుదన్ను గా అండగా ఉంటున్నది ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా సోషల్ మీడియా సమన్వయకర్త వెంకట లక్ష్మణ్ చెప్పారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లా సోషల్ మీడియా సమన్వయకర్త పదవీ బాధ్యతలకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలు, పార్టీ, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జిల్లా సోషల్ మీడియా బాధ్యతలను అప్పగించినందుకు సదా రుణపడి ఉంటానని చెప్పారు. ఈ సందర్భంగా తనకు జిల్లా పదవీ రావడానికి సహకరించిన యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి, అక్కిరెడ్డి జూలకంటి, పంగులూరి పుల్లయ్యలకు, ఎమ్మెల్యే వ్యక్తిగత సోషల్ మీడియా టీం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వాహనాలు చోరీకి పాల్పడ్డ నిందితుడి అరెస్టు





తెనాలి డిసెంబరు 28 ( లక్ష్యం న్యూస్,డెల్టా బ్యూరో ) బైకులు ,ఆటోలు, సెల్ ఫోన్లు టార్గెట్ గా చోరీకి పాల్పడుతున్న గుంటూరు పరమాయికుంటకు చెందిన, షేక్ కాజా ను వన్ టౌన్ సీఐ మల్లికార్జునరావు ఆదివారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెనాలి వన్ టౌన్ పరిధిలోను, త్రీ టౌన్ పరిధిలోనూ, గుంటూరు గుంటూరులోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో బైకులు ఆటోలు సెల్ ఫోన్లను టార్గెట్గా చేస్తూ చోరీకి పాల్పడుతున్న కాజా ఈనెల 19వ తేదీన తమ స్టేషన్ పరిధిలో చోరీకి పాల్పడ్డాడని, దీనిపై కేసు నమోదు చేసి, నిందితుడి ఆచూకీ కనుగొని అరెస్ట్ చేయడం జరిగిందని, అన్నారు. అతని వద్దనుండి రెండు ఆటోలు, రెండు బైకులు స్వాధీనం చేసుకున్నామని, అన్నారు. ఎస్సై విజయ్ కుమార్ ,కానిస్టేబుల్ నాయక్,లు కేసును చేదించడంలో కీలకపాత్ర పోషించారని, సిఐ మల్లికార్జున రావు అన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన





**చీరాల డిసెంబర్ 28 లక్ష్యం న్యూస్**

ఆదివారం వాడరేవు రామానంద సరస్వతి స్వామి వారి ఆశ్రమంలో ఉచిత షుగరు వైద్య శిభిరానికి విశేష స్పందన లభించినట్లు నిర్వాహకులు తెలిపారు.వేకువ జామునుండే హాజరైన షుగర్ బాధితులు1237 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా నెలకు సరిపడు మందులు పంపిణీ చేసినట్లుగా ఆశ్రమ మేనేజర్ నారాయణం సురేష్ తెలిపారు. శిభిరానికి హాజరైన వారందరికి అల్పాహారం, తాగునీరు, ఇతర సహాయక ఏర్పాట్లు చేసినట్లుగా వివరించారు. షుగరు వ్యాధి బాదితులు కేవలం మందులపైనే ఆధారపడకుండా రోజువారీ జీవన విధానం మార్చుకోవాలని వైద్యులు తెలిపారు. అలానే మానసిక ఆందోళన తగ్గించుకోవాలని, ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వ్యాయామం, నడక అలవాటు చేసుకోవాలనీ సూచించారు. వైద్య శిభిరంలో డాక్టర్ ఎం రాజరాజేశ్వరి, డాక్టర్ కమలా రాజేశ్వరి, డాక్టర్ లలిత్ ప్రకాష్, డాక్టర్ పేట శ్రీకాంత్, డాక్టర్ ప్రకాష్ వైద్య పరీక్షలు చేశారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు కె కృష్ణారావు, సాయి ఫణికిషోర్, చందన, కామేశ్వరరావు, ఎంజి శంకరరావు, బసవరావు, కుమార్, కె లింగరాజు, మోహన్, మిత్ర ల్యాబ్ వలి, గోపాల్, వాడరేవు స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, చీరాల మహిళా కళాశాల విద్యార్థులు రోగులకు ఆహారం, తాగునీటి వసతులు, సహాయక ఏర్పాట్లు చేసినట్లుగా నిర్వాహకులు తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో పరిపాలన హెలికాప్టర్లలోను, చార్టెడ్ ఫ్లైట్ల లోనూ జరుగుతుంది! - పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ శ్రీ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

గత నాలుగు నెలలుగా నరసరావుపేట పట్టణ వీధుల్లో కాలువలు శుభ్రం చేసిన దాఖలాలు లేవు!

స్థానిక ఇస్లాంపేట లోని పులివాగు డ్రైన్ చెత్తాచెదారంతో పూర్తిగా పూడుకు పోయింది!

మెప్మా కుంభకోణంలో విచారణ కమిటీ పార్టీలకు అతీతంగా దోషులను శిక్షించాలి!

పల్నాడు జిల్లా బ్యూరో, డిసెంబర్ 28, లక్ష్యం న్యూస్ : గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ శ్రీ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పట్టణంలోని ఇస్లాంపేట మరియు వెంగళ రెడ్డి నగర్ ప్రాంతాల్లో పర్యటించి ఆయా ప్రాంతాల్లో ప్రజలను కలిసి అక్కడి ప్రజా సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... వెంగళరెడ్డి నగర్ మరియు ఇస్లాంపేటలోని పులివాగు డ్రైనేజీ కాలువ శుభ్రం చేసి దాదాపు నాలుగు నెలలు కావస్తుందని, ఈ కాలువ మొత్తం చెత్తా, చెదారం, మట్టి, విరిగిపోయిన తలుపులతో పూర్తిగా పూడుకుపోయిందని, పట్టణంలోని వీధుల్లో ఎక్కడా నాలుగు నెలలుగా కాలువలు శుభ్రం చేసిన దాఖలాలు లేవని, గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో నగర దీపికలను పెట్టి ఎప్పటికప్పుడు చెత్తను తీసేసే కార్యక్రమం చేసే వాళ్ళమని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని వార్డులో ఎక్కడో చోట డంపింగ్ పాయింట్ ను పెట్టి అక్కడ చెత్తను పడేయడం జరుగుతుందని, కానీ చెత్తను తీసే కార్యక్రమం మాత్రం జరగటం లేదని మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది ఎవరు కూడా వీధుల్లో పర్యటించడం లేదని, మున్సిపల్ కమిషనర్ రోడ్ల మీదకే రాడని ఈ సందర్భంగా నరసరావుపేట మున్సిపాలిటీపై తీవ్ర విమర్శలు చేశారు.

ఈ కూటమి ప్రభుత్వం వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఇంతవరకు కొత్తగా ఒక పెన్షన్ కూడా ఇవ్వడం జరగలేదని, చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ప్రతి నెలా ఏదో ఒక జిల్లాలో పర్యటిస్తూ పాత పెన్షన్లనే ప్రజలకు ఇస్తూ ప్రజల్ని మోసం చేస్తూ తిరుగుతున్నాడని, ఈ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు కాలమైనా కొత్తగా ఒక్క వికలాంగ పెన్షన్ గాని, వితంతు పెన్షన్ గాని ఇవ్వకపోవడం చాలా దారుణమైన విషయం అని దీన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రేషన్ ఇంటికి వచ్చి ఇచ్చే కార్యక్రమం ఈ ప్రభుత్వం తీసివేసిందని, రేషన్ షాపుల వద్దకు వెళ్తే ఐదు రోజులు మాత్రమే ఇస్తున్నారని ఆ తర్వాత డబ్బులు ఇస్తాను కావాలంటే తీసుకోండి లేకపోతే లేదని చెప్తున్నారు అని, ఇంతవరకు ఈ ప్రభుత్వం వచ్చాక గోధుమపిండి ఇవ్వలేదని భవిష్యత్తులో ఇస్తారో లేదో కూడా తెలియదని తెలియజేశారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయంలో జగన్మోహన్ రెడ్డి డిబిటీ ద్వారా ప్రజలకు అనేక పథకాలకు డబ్బులు ఇస్తే రాష్ట్రం శ్రీలంకలా మారిపోతుందని చంద్రబాబునాయుడు గగ్గోలు పెట్టాడని, ప్రస్తుతం ప్రజలకు ఒక పథకం కూడా ఇవ్వకుండా చంద్రబాబు నాయుడు ఈ రెండు సంవత్సరాల కాలంలో దాదాపు 2,60,000వేల కోట్లు అప్పు చేశాడని ఈ డబ్బంతా ఎక్కడికి పోతుందో అర్థం కావటం లేదని అన్నారు. ఇంతవరకు ఇంటర్ ఫస్టియర్ వాళ్లకు తల్లికి వందనం డబ్బులు పడలేదని, ఫైనల్ ఎగ్జామ్స్ కూడా రాబోతున్నాయని, అయినప్పటికీ ఇప్పటివరకు వారికి డబ్బులు పడలేదని తక్షణమే వారికి డబ్బులు వేయాలని తెలియజేస్తూ, ఈ రాష్ట్రంలో పరిపాలన మొత్తం హెలికాప్టర్లలోను, చార్టెడ్ ఫ్లైట్లలోనూ జరుగుతుందని, నిన్న రాజధాని గ్రామాలకు చెందిన రైతు రామారావు అనే వ్యక్తి చనిపోయాడని, వారు ఈ ప్రభుత్వానికి భూములు ఇచ్చి ఏడు సంవత్సరాల కాలమవుతున్నా,ఇప్పటివరకు వాళ్లకు ప్లాట్లు చూపించలేకపోవడంతో గుండెపోటుకు గురై మరణించడం జరిగిందని. రాష్ట్రంలోని గ్రామాలలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని రైతులకు ఒక పథకం కూడా లేదని, పండించిన పంటకి గిట్టుబాటు ధర లేకపోగా యూరియా 500 రూపాయలకు అమ్ముతున్నారని, మిగిలిన కాంప్లెక్స్ ఎరువులను వంద రూపాయల నుంచి 500 రూపాయల వరకు పెంచారని, ధాన్యం బస్తా ధర 200 రూపాయలు తగ్గించారని, ఈ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొని ఉందని, కోటి సంతకాల ప్రభావంతో ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు ఈ కూటమి ప్రభుత్వం టెండర్లు పిలిస్తే ఒక్క టెండర్ కూడా దాఖలు కాకపోవడం జగన్మోహన్





రెడ్డి విజయానికి నిదర్శనమని, ఇది ప్రజా విజయమని తెలియజేశారు. నర్సరావుపేటలో జరిగిన మెప్మా కుంభకోణంలో విచారణ కమిటీ వారు పార్టీల కతీతంగా వ్యవహరించి దోషులు ఎవరైతే ఉన్నారో వారందరినీ బయటకు తీసి శిక్షించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. రాబోయే రోజుల్లో గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రతి వార్డు, ప్రతి సందు తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకొని ఈ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న ప్రతి ఒక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మరియు కార్యకర్తకు ధన్యవాదాలు తెలియజేశారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షునిగా సునీల్ కుమార్

గుంటూరు డిసెంబర్ 28 (లక్ష్యం న్యూస్) అంతర్జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షునిగా కొత్త మాసు సునీల్ కుమార్ నియమితులయ్యారు .ఆ మేరకు అరండల్ పేట లోని మూడవ లైన్ కార్యాలయంలో ఆయనకు నియామక పత్రాన్ని, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ జాతీయ అధ్యక్షుడు కటకం శ్రీనివాస్, ట్రెజరర్ తులసి, తదితరులు అందించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడారు. జిల్లాలో మానవ హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి సాగిస్తానని ప్రకటించారు. పిల్లలు, మహిళలు ,వృద్ధుల హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతానని ప్రకటించారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులకు, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో అనేకమంది దోపిడీలకు, దౌర్జన్యాలకు గురవుతున్నారన్నారు. వారి హక్కులను, సమస్యలను గుర్తించి న్యాయం చేసే దిశగా పనిచేస్తానని సునీల్ కుమార్ వెల్లడించారు. అనంతరం సునీల్ కుమార్ ను కటకం శ్రీనివాస్, తులసి తదితరులు అభినందించారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం దేశంలో, రాష్ట్రంలో, జిల్లాలో విజయవంతంగా తాము కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. సమాజంలో అందరికీ సమాన హక్కులు, గౌరవం లభించేలా చూడడమే తమ లక్ష్యం అని శ్రీనివాస్, తులసి, సునీల్ కుమార్ వివరించారు. పాఠశాలలు, కళాశాలలో బాలికలు ,యువతుల సమస్యల పరిష్కారం కోసం, హక్కుల కోసం కూడా ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అలాగే రియల్ ఎస్టేట్, చిట్ఫండ్ సంస్థల్లో జరిగే మోసాలతో ఆర్థికంగా చితికి పోయే ప్రజలకు తాము న్యాయం చేస్తామని ప్రకటించారు..తమ కమిటీలోని న్యాయవాదులు, జర్నలిస్టులు, వైద్యులు, వివిధ




రంగాల మేధావులను కలుపుకొని సమాజంలోని మానవ హక్కుల పరిరక్షణకు అంకితం అవుతామని శ్రీనివాస్, సునీల్ కుమార్, తులసి వివరించారు .

## తెలుగుదేశం బలం,ధైర్యం,తరగని ఆస్తి కార్యకర్తలే:- ప్రత్తిపాటి

- కూటమిప్రభుత్వ పాలన ప్రజలకు, రాష్ట్రానికి శ్రీరామరక్ష అయితే.. అభివృద్ధి, సంక్షేమానికి అడ్డుపడే రాక్షసమూకకు రామబాణమని చాటి చెప్పండి.
- కష్టసుఖాల్లో అండగా నిలిచే అధినాయకత్వం ఉన్నంతకాలం కార్యకర్తలకు భయం లేదు.
- ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందించి, వారితో ఉల్లాసంగా గడిపిన ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట,డిసెంబర్ - 28 (లక్ష్యం న్యూస్):-** తెలుగుదేశంపార్టీ బలం,ధైర్యం తరిగిపోని ఆస్తి కార్యకర్తలేనని, క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధత, విధేయతలకు వారు ప్రతిరూపాలని, వారి తెగువ, పనితీరే కష్టకాలంలో పార్టీని ప్రజలకు చేరువ చేసింద ని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.ఆదివారం చిలకలూరిపేట పట్టణంలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో ఉత్తమ కార్యకర్తలతో సమావేశమైన ప్రత్తిపాటి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రజలకు చేరువ చేయడంలో మంచి పనితీరు కనబరిచిన 40 మంది పసుపు సైనికులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందించి అభినందించారు. కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడుతూకూటమి ప్రభుత్వ సుపరిపాలన ప్రజలకు, రాష్ట్రానికి శ్రీరామరక్ష వంటిదని, అలానే పరిస్థితుల్ని బట్టి.. ప్రజల్ని వేధిస్తూ, రాష్ట్ర అభివృద్ధి, జనసంక్షేమాన్ని అడ్డుకునే రాక్షసమూకను తుదముట్టించే రామబాణం కూడా అవుతుందన్నారు.

**పార్టీ బలం, బలహీనత కార్యకర్తలే**

యువనేత, పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి లోకేశ్ కార్యకర్తలకు అన్నివేళలా అండగా నిలుస్తున్నారని, పార్టీ నియమావళికి విరుద్ధంగా ప్రవర్తించే ఒకరిద్దరిపై కాస్త కరుకుదనంగా వ్యవహరించినా, ఆయన అందరికి న్యాయమే చేస్తాడని ప్రత్తిపాటి పేర్కొన్నారు. టీడీపీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం ఏపీని తప్పకుండా ప్రపంచం గర్వించేస్థాయిలో నిలుపుతుందని, అప్పుడు ప్రతి కార్యకర్త కాలర్ ఎగరేసి మరీ గర్వపడొచ్చన్నారు. తెలుగుదేశం బలం,బలహీనత రెండూ కార్యకర్తలే అన్న ప్రత్తిపాటి. వారు నిరాశగా, నిరాసక్తితో ఉండటం ప్రజలకు మంచిది కాదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాలకులు దౌర్జన్యాలు, దుర్మార్గాలను ఎదిరించి ప్రజల పక్షాన నిలిచిన కార్యకర్తలు.అధికారంలోకి వచ్చాక కొంత అసంతృప్తికి గురై అలకబూనారని, అండగా నిలిచే అధినాయకత్వం




ఉన్నంతకాలం, ఎవరూ నిరుత్సాహపడాల్సిన పనిలేదని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు.నాలుగు దశాబ్దాల సుదీర్ఘ ప్రయాణంలో పార్టీ ఆటు పోట్లు ఒడిదుడుకులు. కుట్రలు కుతంత్రాలు గెలుపోటముల్ని తట్టుకొని నిలబడటానికి కారణం కార్యకర్తల పనితీరేనని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

**పేరుపేరునా అభినందనలు.**

సూపర్ -6 సహా ఏడాదిలో మన మంచి ప్రభుత్వం అమలుచేసిన,చేయని హామీల్ని ప్రజలకు చేరువ చేశారని, సుపరిపాలనలో తొలి అడుగు పేరిట ప్రజలకు చేరువైన విధానం ముమ్మందూ కొనసాగాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. ఉత్తమ కార్యకర్తలుగా ఎంపికైన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా అభినందనలు తెలిపిన ప్రత్తిపాటి.అందరితో విడివిడిగా ఫోటోలు దిగి, వారి ఆనందాన్ని పంచుకున్నారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, టీడీపీ నాయకులు గంగా శ్రీనివాసరావు, టీడీపీ

## అన్నమయ్య జిల్లా కేంద్రం పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

### - ప్రజా సంఘాల జేఏసీ డిమాండ్



రాయచోటి డిసెంబరు,28 (లక్ష్యం న్యూస్):గత మూడు సంవత్సరాలు అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటి పై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని రాయచోటి ప్రజా సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది ఆదివారం సాయంత్రం ప్రజాసంఘాల జేఏసీ నాయకులు టి. ఈశ్వర్,ఎమ్మార్పీఎస్ నాయకులు పవర్ ఆకుల సంఘం నాయకుడు పి రెడ్డయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు రజక సంఘం అధ్యక్షులు టి.రమేష్ శ్రీనివాసులు రమణ విలేకరులతో మాట్లాడారు.గతమూడున్నర సంవత్సరాలుగా అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి కొనసాగుతున్నదని ఇక్కడ కలెక్టర్ ఎస్పీ ఆఫీసులను ప్రభుత్వం ఏర్పాటు చేసి బంగ్లాలు ఇతర ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ కూడా స్థిరపడి ఉన్నాయని.ఈ పరిస్థితులలో అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని మారుస్తున్నట్లు రైల్వే కోడూరు ను తిరుపతి జిల్లాలో కలుపుతున్నట్లు రాజంపేటను కడపలో కలుపుతున్నట్లు రాయచోటిని,మదనపల్లిలో కలుపుతున్నట్టు వార్తలు వస్తున్నాయని దీనితో మూడు ప్రాంతాల ప్రజలు గందరగోళ్ల పరిస్థితిలో ఉన్నారని ఈ పరిస్థితి పై ప్రభుత్వ ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని ప్రజాసంఘాలు చేసి నాయకులు డిమాండ్ చేశారు.

# బీచ్ సందర్శకులకు శక్తి టీం అవగాహన





**చీరాల డిసెంబర్ 28 లక్ష్యం న్యూస్**
బీచ్ వద్ద ప్రమాదాలను నియంత్రించేందుకు పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శక్తి టీం ఆదివారం చీరాల బీచ్ సందర్శికులకు అవగాహన కార్యక్రమాన్ని శక్తి టీం ఇన్చార్జి కె.సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు చీరాల డి.ఎస్.పి మోయిన్ సూచనలతో ఆదివారం చీరాల శక్తి టీం కానిస్టేబుల్ కే, సుబ్బారావు ఆధ్వర్యంలో చీరాల సబ్ డివిజన్ పరిధిలోని సెవెన్త్ సెన్స్ బీచ్, రివైర బీచ్ ప్రాంతాల్లో శక్తి టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తి టీం కానిస్టేబుల్ సుబ్బారావు మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి వచ్చిన యాత్రికులకు సముద్ర స్నానం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ముఖ్యంగా మద్యం సేవించి సముద్రంలోకి వెళ్లవద్దని, ముందుగా భోజనం చేసి, భద్రంగా స్నానం పూర్తి చేసుకుని లోతైన ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వేసవి కాలంలో సముద్ర ప్రవాహాలు ప్రమాదకరంగా ఉండే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అలాగే సముద్రంలోకి వెళ్లకుండా బీచ్ ఒడ్డునే ఉండాలని, సెల్ ఫోన్లు, లగేజీ తదితర విలువైన వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలని యాత్రికులకు తెలిపారు. లోతైన ప్రాంతాలకు వెళ్లి మునిగిపోవడం వంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని శక్తి టీం సూచించింది. ఈ అవగాహన కార్యక్రమం వల్ల బీచ్‌కు వచ్చే సందర్శకుల్లో భద్రతపై చైతన్యం పెరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు, యాత్రికులు భక్తులు, సందర్శికులు పాల్గొన్నారు.

# పి.జి.ఆర్.ఎస్ లో రెవెన్యూ క్లినిక్



గుంటూరు, డిసెంబరు 28(లక్ష్యం న్యూస్) : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)లో సోమవారం నుండి "రెవెన్యూ క్లినిక్" నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రెవెన్యూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించేందుకు ఈ నెల 29వ తేదీ సోమవారం జిల్లా కలెక్టర్కార్యాలయం ఆవరణలో ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరం వద్ద జిల్లా స్థాయి రెవెన్యూ క్లినిక్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. సోమవారం నిర్వహించే రెవిన్యూ క్లినిక్ లలో జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, గుంటూరు రెవిన్యూ డివిజనల్ అధికారి, తెనాలి సబ్ కలెక్టర్ గ్రామ స్థాయి రికార్డులతో హాజరు అవుతారని తెలిపారు. మండలాల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. రెవెన్యూ క్లినిక్స్ ఏర్పాటు చేసి, ప్రజల నుంచి అర్జీలను నేరుగా స్వీకరించి నమోదు చేయడంతో పాటు, సమస్యల స్వరూపాన్ని బట్టి అక్కడికక్కడే పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. అప్పటికప్పుడే పరిష్కారం చేయలేని సమస్యలను వారం రోజులలో పరిష్కారం చేయుటకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను డివిజనల్, మండల రెవిన్యూ అధికారులు సమర్పిస్తామని వివరించారు. రెవెన్యూ, అడంగల్ సవరణలు, 22ఎ%-%చుక్కల భూముల క్రమబద్ధీకరణ, అసైన్డ్ భూములు%-%భూ ఆక్రమణలు, రెవెన్యూ కోర్టు కేసులు, సర్వే%-%రీ సర్వే, దేవాదాయ%-%వక్ఫ్ భూముల సమస్యలకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా ప్రజల అర్జీలకు వేగవంతమైన పరిష్కారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# అంకితభావం,క్రమశిక్షణతో విద్యార్థుల్ని తీర్చిదిద్దిన

## ఉత్తమ ఉపాధ్యాయిని విజయభారతి : ప్రత్తిపాటి



- విద్యార్థులతో పాటు, విద్యారంగానికి మేలు జరగాలంటే. కూటమిప్రభుత్వంతోనే సాధ్యం
- సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న లోకేశ్ నిర్ణయం చాలా గొప్పది.
- విజయభారతి పదవీవిరమణ విద్యార్థులతో పాటు.. తనకు అసంతృప్తినిచ్చింది.
- యడ్లపాడు జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయిని పదవీ విరమణ వేడుకలలో మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట డిసెంబర్ 28 (లక్ష్యం న్యూస్):**- విద్యార్థినీ విద్యార్థులకు విద్యాబోధనతో పాటు.. సత్ప్రవర్తన, క్రమశిక్షణతో తీర్చిదిద్ది, వారిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం అతి కొద్దిమంది ఉపాధ్యాయులే చేస్తారని, అలాంటి వారిలో శ్రీమతి విజయభారతి ఒకరని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. యడ్లపాడు జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలైన శ్రీమతి ఘంటశాల విజయభారతి పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రత్తిపాటి. విద్యార్థులు, గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. నియోజకవర్గంలో మంచి ఉపాధ్యాయురాలిగా.. ప్రధానోపాధ్యాయురాలిగా ఉత్తమ పనితీరు కనబరిచిన శ్రీమతి ఘంటశాల విజయభారతి పదవీ విరమణ విద్యార్థులతో పాటు. తనకు అసంతృప్తిగానే ఉందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణతో పాటు, విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధతతో విజయభారతి పనిచేశారన్నారు. విజయభారతి దంపతులు ఇద్దరూ ప్రభుత్వం తమకు అప్పగించిన బాధ్యతల్ని సమర్థవంతంగా నిర్వహించి పేరు ప్రఖ్యాతులు పొందారన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మూడోసారి ఎంపికైన గాదె శ్రీనివాసుల నాయుడు వంటి వారు, విద్యారంగ పురోగతికి విశేష కృషి చేస్తున్నారని ప్రత్తిపాటి ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆప్తులు, మంత్రి లోకేశ్ కు సన్నిహితులైన శ్రీనివాస్ నాయుడు రాష్ట్ర విద్యారంగ ప్రగతికి సుదీర్ఘకాలం తనవంతు సేవలు అందించాలన్నారు. కూటమిప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉంటేనే విద్యారంగంతో.. ఉపాధ్యాయుల సమస్యలు కూడా పరిష్కారమవుతాయని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. రాష్ట్రఆదాయం పెరిగితేనే ప్రజలతో పాటు. ప్రభుత్వ యంత్రాంగానికి కూడా మేలు జరుగుతుంది అన్నారు. ఈ వాస్తవాన్ని గ్రహించి చంద్రబాబు, లోకేశ్ ల కష్టాన్ని గుర్తించి, పవన్ కల్యాణ్ కోరికను మన్నించి సుదీర్ఘకాలం కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉండేలా తమ వంతు కృషి చేయాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రభుత్వాల మార్పు వల్ల ప్రజలకు.. రాష్ట్రానికి నష్టమే ఎక్కువ జరుగుతుందనే నిజాన్ని గుర్తించాలన్నారు.

**లోకేశ్ నిర్ణయం చాలా గొప్పది.**

విద్యారంగాన్ని దేశానికే తలమానికంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతోనే యువ నాయకుడు లోకేశ్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారన్న ప్రత్తిపాటి. పాఠ్యాంశాలతో పాటు. మారుతున్న కాలానికి తగినట్టు సాంకేతిక అంశాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న ఆయన నిర్ణయం నిజంగా గొప్పదన్నారు. ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్. క్వాంటమ్ టెక్నాలజీపై విద్యార్థి దశనుంచే పిల్లలకు అవగాహన కల్పించే దిశగా ప్రభుత్వం చేస్తున్న కృషి భావితరాల నైపుణ్య ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, కూటమి నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ కి

## ఎన్నారై అశోక్ కుమార్ అభినందనలు



పెదకాకాని, డిసెంబర్ 28. లక్ష్యం న్యూస్:
గత 20 సంవత్సరాలుగా ఐరోపాలో స్థిరపడిన ఎన్నారై కుటుంబం, బండారు అశోక్ కుమార్ మరియు జయ లక్ష్మి , కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ని ఆదివారం కుంచనపల్లిలోని ఆయన నివాసంలో కలిసి, దేశానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గుంటూరు కి ఆయన చేసిన సేవకు మరియు వేగవంతమైన అభివృద్ధికి కృషి చేసిన ఆయనకు అభినందనలు తెలిపారు. అశోక్‌కు ఐరోపా మరియు %ఖూా% నుండి %ూ×, ×శీ%, బ్లాక్‌చెయిన్, క్వాంటం మరియు డిజిటల్ వంటి అధునాతన సాంకేతికతలలో విస్తృతమైన అనుభవం ఉంది. జయ లక్ష్మికి రెడ్‌క్రాస్ ఐరోపాలో విస్తారమైన అనుభవం ఉంది. వారి సామాజిక సేవా లక్ష్యంతో, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వేలాది మంది కొత్త గ్రాడ్యుయేట్ సిబ్బంది తమ కెరీర్‌లు/జీవితంలో స్థిరపడటానికి సహాయం చేయాలని వారు నిర్ణయించుకున్నారు. వారి తండ్రి స్వర్గీయ బండారు సుబ్బారావు (పెదకాకాని) పేరు మీద, ఈ దంపతులు కొత్తగా గ్రాడ్యుయేట్ అయిన విద్యార్థులను మరియు మహిళలను అవకాశాలను కనుగొనడానికి సాధికారత కల్పించే దిశగా తమ సమయాన్ని మరియు డబ్బును వెచ్చించాలని నిర్ణయించుకున్నారు. దానిని సాధించడానికి, లక్షలాది మంది కొత్త గ్రాడ్యుయేట్లు తమ కెరీర్‌లలో స్థిరపడటానికి మార్గనిర్దేశం చేయడానికి నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభించడం గురించి ఈ ఎన్నారై దంపతులు కేంద్ర మంత్రితో చర్చించారు. సరైన సలహా మరియు మద్దతు ఇస్తే, చాలా మంది కొత్త గ్రాడ్యుయేట్లు తమ కెరీర్‌లు మరియు జీవితంపై దృష్టి సారించి స్థిరపడగలరని, తద్వారా సమాజాన్ని అభివృద్ధి చేయగలరని అశోక్ నమ్ముతున్నారు. ఈ నైపుణ్యాభివృద్ధి కేంద్రం సాయిబాబా ఆలయ ప్రాంగణంలో (ఆలయం వెనుక వైపు భవనం) ఇతర సామాజిక సేవలు, ప్రతి గురువారం అన్నదానం వంటి వాటితో పాటుగా ఏర్పాటు చేయబడుతుంది. ట్రస్ట్ సేవలు మరియు అశోక్ మరియు స్వర్గీయ సుబ్బారావు ఆలోచనలకు అనుగుణంగా, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల నుండి వచ్చిన యువ కొత్త గ్రాడ్యుయేట్‌లకు సరైన సహాయం అందించాలని వారు నిర్ణయించుకున్నారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రానికి మద్దతు ఇవ్వడానికి ఎన్నారై నెట్‌వర్క్‌లు చురుకుగా తమ సమయాన్ని వెచ్చిస్తాయి. ఈ నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని కేంద్ర ప్రభుత్వం మరియు %ూూ% రాష్ట్ర మద్దతుతో ఎంపానెల్ చేయడానికి పెమ్మసాని చంద్రశేఖర్ సూచించారు మరియు హామీ ఇచ్చారు. ఆసక్తిగల వ్యక్తులు మరియు కొత్త గ్రాడ్యుయేట్‌లు ఈ కాంటాక్ట్ నంబర్ 07842793787లో బండారు అశోక్‌ను సంప్రదించవచ్చు అని తెలిపారు

# పార్టీ వైద్య విభాగం ప్రజారోగ్యరక్షణకు మరిన్ని సేవలందించాలి :-ప్రత్తిపాటి



**- టీడీపీ వైద్య విభాగం (డాక్టర్స్ సెల్), ప్రభుత్వ, పార్టీ వైద్యసేవల్లో తమవంతు సేవలందించాలి.**
**- ప్రజారోగ్య రక్షణకు ప్రభుత్వం చేస్తున్న కృషిపై విస్తృత ప్రచారం చేయండి.**
**- టీడీపీ డాక్టర్స్ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన మాజీమంత్రి.**

చిలకలూరిపేట డిసెంబర్ 28 (లక్ష్యం న్యూస్ ):- ప్రజారోగ్య పరిరక్షణకోసం చంద్రబాబు నాయకత్వంలోని కూటమిప్రభుత్వం చేస్తున్న విశేష కృషిని, పేదలకు అందిస్తున్న వైద్యసేవల్ని మరింత విస్తృతం చేయడంలో టీడీపీ వైద్య విభాగం కీలక పాత్ర పోషించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఆదివారం ఆయన పట్టణంలోని తూర్పు మాలపల్లెలోని చంద్రమౌళి పార్క్ నందు టీడీపీ డాక్టర్స్ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ప్రజలను, వైద్యసిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. కంటి సంబంధిత సమస్యలతో పాటు గుండె, కేన్సర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు అందజేయడానికి ముందుకొచ్చిన వైద్యుల్ని, ఆసుపత్రుల యాజమాన్యాల్ని ప్రత్తిపాటి ప్రత్యేకంగా అభినందించారు. కిడ్నీ సంబంధిత సమస్యలు, పలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే పేద, మధ్యతరగతి వర్గాల ముంగిటకే వైద్యసేవలు చేరేలా టీడీపీ డాక్టర్స్ సెల్ కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, అన్నివిధాలా సేవలందిస్తోందని, వైద్యారోగ్యశాఖతో సమన్వయం చేసుకుంటూ, పార్టీ వైద్య విభాగం కూడా ప్రజాసేవలో పాలుపంచుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రజారోగ్య రక్షణకోసం ప్రభుత్వం చేస్తున్న కృషి, వెచ్చిస్తున్న ఖర్చు కల్పిస్తున్న సౌకర్యాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన



కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు పిల్లి లెనిన్ , గెరా రాము, వైద్యుల విభాగం ప్రతినిధులు గల్లా మురళీకృష్ణ,



కొండిబోయిన శ్రీనివాస్ రావు, సాతులూరి రాజేశ్వరి, ఖలీఫా, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కొల్లిపర జనజ లో సెక్యూరిటీ గార్డు పై దాడి, ఆసుపత్రి అద్దాలు పగలగొట్టిన ముద్దాయిలు అరెస్ట్....!



కొల్లిపర డిసెంబర్ 28 (లక్ష్యం న్యూస్)
కొల్లిపర %జఎజ% లో సెక్యూరిటీ గార్డు పై దాడి చేసి ఆసుపత్రి అద్దాలు పగలగొట్టిన ముగ్గురు ముద్దాయిలు అరెస్ట్ చేయటం జరిగింది. మండలంలో ది.25.12.2025 వ తేదీ సాయంత్రం సుమారు 6.30 గంటల సమయములో కొల్లిపర మండలం మరియు గ్రామంలోని %జఎజ (జశీఎఎబఅఈఎ ఎముశ్రీష్త్ర జవత్‌తీవ%) లో తోట సూర్యనారాయణ అనే వ్యక్తిని డబ్బులు విషయంలో ఆవులమంద 1.సాయి పవన్ కుమార్ ఏ సాయి 2.షేక్ షేక్ అబ్దుల్ కరీం ఏ కరీం మరియు 3.పోకూరి శ్రీను అనువారు కాళ్లతో తన్ని, చేతులతో కొడుతుండగా అక్కడే సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న పాలపర్తి తిరుపతిరావు అడ్డం వెళ్ళగా వారు తిరుపతిరావుని మరియు అతని అత్తయ్య రమాదేవిని కాళ్లతో తన్ని, చేతులతో కొట్టి, ఆసుపత్రిలోని అద్దాలను పగలగొట్టినట్లుగా ఫిర్యాది తిరుపతిరావు ఇచ్చిన రిపోర్ట్ మేరకు కొల్లిపర పోలీసు వారు %జతీ.చీశీ. 174/2025 బ/ం74, 115(2), 351(2) తీ/ష 3(5) దీచీూ ఉ ూవఎ 3ాణబూా చూఎ్% గా కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా ఈ రోజు పై ముగ్గురిని కొల్లిపర %ూ×% ఎన్ సి ప్రసాద్ దావులూరు అడ్డరోడ్డు వద్ద అరెస్ట్ చేయడమైనది. ఈ సందర్భంగా కొల్లిపర %ూ×% యన్.సి ప్రసాద్ మాట్లాడుతూ చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకి ఎవరైనా పాటుపడితే అట్టివారిని ఉపేక్షించేది లేదని, అట్టి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయని అన్నారు.

# నేస్తమా... కుశలమా!








- సీకే హైస్కూల్‌లో పరిమళించిన స్నేహ సౌరభం
- 1999-2000 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
- ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణ
- విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఘన సన్మానం

మంగళగిరి డిసెంబర్ 28 ( లక్ష్యం న్యూస్)

పాతికేళ్ల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులంతా ఒక్కచోట చేరారు. మళ్లీ బాల్యంలోకి వెళ్లి గత స్మృతులను నెమరు వేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఇన్ని సంవత్సరాల తర్వాత కలుసుకుని ఘనంగా సన్మానించుకున్నారు. గురుశిష్యుల మధ్య వున్న ఆత్మీయానుబంధాన్ని చూచి చదువుల తల్లి మురిసిపోయింది. ఈ మధుర క్షణాలకు మంగళగిరి సీకే హైస్కూల్ వేదికైంది.మంగళగిరి పట్టణంలోని చింతక్రింది కనకయ్య బాలుర ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. పదవ తరగతి పూర్తిచేసుకుని 25 సంవత్సరాలు పూర్తి కావడంతో సిల్వర్ జూబ్లీ వేడుకలను వినూత్నంగా నిర్వహించారు. ఆనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పూర్వవిద్యార్థులు మధురానుభూతులను అందించారు. తొలుత వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కళాశాల నుంచి మేళతాళాలు, వేదమంత్రోచ్చరణల నడుమ పూర్ణకుంభంతో గురువులకు స్వాగతం పలికి... అక్కడి నుంచి సీకే హైస్కూల్ వరకు ప్రదర్శన నిర్వహించారు. సీకే హైస్కూల్‌లో విద్యా సంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయ చింతక్రింది కనకయ్య విగ్రహానికి అలనాటి గురువులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సీకే హైస్కూల్ ఆడిటోరియంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. చిన్నారులచే ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు ఆకట్టుకున్నాయి. సీకే జూనియర్ కళాశాల పాలక మండలి అధ్యక్షులు చింతక్రింది కనకయ్య, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ గంజి చిరంజీవి, ప్రిన్సిపాల్ అత్తోట రత్నబాబు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు దామర్ల కనకలింగేశ్వరరావు, ఆర్.సైదులు, గద్దె నరసింహారావు, జొన్నాదుల దేవేంద్రరావు, ఎం.రాజేంద్రన, జంజనం పాండురంగారావు, ఎన.గుణేశ్వరరావు, పంచల సాంబశివరావు, శనగల రామహనుమాన, తుమ్మా నాగేశ్వరరావు, జొన్నాదుల వెంకటేశ్వరరావు, ఎం.చలపతిరావు, దాసరి సాంబశివరావు, వై.రాజశేఖర్, సుబ్బారావు, నాన టీచింగ్ స్టాఫ్ చిరంజీవి, నాగేశ్వరరావులను ఘనంగా సన్మానించి పూలమొక్కలు, జ్ఞాపికలను అందజేశారు. అనంతరం ముఖ్యఅతిథులైన చింతక్రింది కనకయ్య, గంజి చిరంజీవి, అత్తోట రత్నబాబులను జ్ఞాపికలతో సత్కరించారు. ప్రస్తుత పాలకవర్గ ప్రతినిధులు, విశ్రాంత అధ్యాపకులు తమ అమూల్యమైన సందేశాలను అందించి పూర్వవిద్యార్థులను అభినందించారు. దాదాపు 25 సంవత్సరాల తరువాత ఒక్కచోట కలుసుకోవడంతో పూర్వ విద్యార్థుల్లో ఆనందోత్సాహాలు పెల్లుబికాయి. చిన్నానాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ రోజంతా ఆహ్లాదంగా, ఉత్సాహంగా గడిపారు. గురువులతో తమకు వున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆప్యాయంగా పలుకరించారు. మొత్తంగా 1999-2000 సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సీకే విద్యా సంస్థల్లో పండుగ వాతావరణాన్ని నింపింది.

# కనకదుర్గ అమ్మవారి నగరోత్సవంను ప్రారంభించిన ప్రత్తిపాటి









చిలకలూరిపేట డిసెంబర్ 28 (లక్ష్యం న్యూస్ ):- పట్టణంలోని వినాయక ట్రస్టు ఆధ్వర్యంలో ఇంద్రకీలాద్రి మీద వేంచేసియున్న కనకదుర్గ అమ్మవారి అర్చక బృందం సారధ్యంలో నిర్వహిస్తున్న కల్యాణమహోత్సవం సందర్భంగా అమ్మవారి నగరోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరయ్యారు ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి అర్చకుల ఆశీర్వాదం తీసుకున్నారు, అనంతరం నగరోత్సవం సందర్భంగా అమ్మవారి వేషధారణ, కోలాటాలు, వివిధ రకాల కళాకారులచే చేస్తున్న నృత్య ప్రదర్శనలు తిలకించి ఎంతో అద్భుతంగా ఉన్నాయని, చాలా ప్రతిష్టతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న కమిటీ వారికి ప్రత్తిపాటి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్, మద్దుమాల రవి, పిల్లి కోటి, రాచుమల్లు బదరి, తుబాటి శ్రీహరి, చంద్రపట్ల మణి, గాత్రం అజయ్, కొల్లా ఉమా, పొట్టి రత్నబాబు, ప్రమీల, కొత్త కుమారి, లక్ష్మీ తిరుమల, ఆలపాటి వెంకటరావు, అమరా మణి కుమార్, మధు, రాజా, కంచర్ల ప్రసాద్, కందుల రవి తదితరులు పాల్గొన్నారు..

# అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ కు శంకుస్థాపనచేసిన కేంద్ర మంత్రి పెమ్మసాని



గుంటూరు డిసెంబర్ 28 (లక్ష్యం న్యూస్ ) ప్రజలకు మెరుగైన వైద్య సేవల దిశగా మరో ముందడుగువేసామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మేయర్ కోవెలమూడి రవీంద్ర , ఎమ్మెల్యే గళ్ళా మాధవివెల్లడించారు.గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ఆదివారం 28వ డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీలో మంజూరు అయ్యిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (%ఖూఎజ%) నిర్మాణానికి గౌరవ కేంద్ర మంత్రివర్యులు గుంటూరు ఎంపీ డా. పెమ్మసాని చంద్రశేఖర్ , ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్ర , డిప్యూటీ మేయర్ షేక్ సజీల దేగల ప్రభాకర్, పిల్లి మాణిక్యరావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పెమ్మసాని, రవీంద్ర,ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాగారు.గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అర్బన్ ప్రాంతంలో ప్రస్తుతం 8 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నప్పటికీ, వేగంగా విస్తరిస్తున్న జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకొని మరిన్ని మూడు యూపీహెచ్సీలు అవసరమని తాము ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు ఏప్రిల్ నెలలో సంబంధిత అధికారులకు, అప్పటి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ కృష్ణబాబు ప్రతిపాదనలు అందజేశామని చెప్పారు.అలాగే నియోజకవర్గంలోని మూడు ప్రాంతాల్లో యూపీహెచ్సీలు పూర్తిగా శిధిలావస్థలో ఉన్నాయని, వాటికి నిధులు కేటాయించి మరమ్మత్తులు చేపట్టాల్సిన అవసరం ఉందని కోరగా, కొత్త యూపీహెచ్సీలకు ప్రస్తుతం నిధులు సాధ్యం కాకపోయినా, శిధిలావస్థలో ఉన్న కేంద్రాల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేస్తామని సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఆ ప్రతిపాదనల ఫలితంగానే 15వ ఫైనాన్స్ కమిషన్ నిధుల కింద ప్రధాని యోజన ద్వారా రూ.1 కోటి గ్రాంట్ మంజూరైందని చెప్పారు. ఈ నిధులను ఎన్జీవో కాలనీలో ఉన్న పాత యూపీహెచ్సీ మరమ్మత్తులకు వినియోగించాలా లేదా కొత్తగా నిర్మించాలా అన్న అంశాన్ని పరిశీలించి, పాత భవనం పక్కనే సుమారు ఎకరం విస్తీర్ణంలో ఉన్న స్థలంలో కొత్త యూపీహెచ్సీ నిర్మాణం చేయాలని నిర్ణయించామని వివరించారు.ఎన్జీవో కాలనీలో ఉన్న పాత యూపీహెచ్సీ తీవ్రంగా శిధిలావస్థలో ఉండటం, వర్షాకాలంలో నీటమునగడం, టైల్స్ కుంగిపోవడం, బాత్రూములు, తాగునీటి మోటర్లు సరిగా పని చేయకపోవడం వంటి సమస్యలను డివిజన్ ప్రెసిడెంట్ అప్పారావు యాదవ్ పలుమార్లు తమ దృష్టికి తీసుకువచ్చారని గుర్తుచేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అప్పారావు యాదవ్ స్వయంగా తన ఖర్చులతో తాత్కాలిక మరమ్మత్తులు చేయించినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.యూపీహెచ్సీ ద్వారా ఎన్జీవో కాలనీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో వైద్య సేవలు పొందుతున్నారని, ఇక్కడ సమర్థవంతమైన డాక్టర్లు, చికిత్స, మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండటం గర్వకారణమని చంద్రశేఖర్, రవీంద్ర,ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఇలాంటి కేంద్రాలను మరింత మెరుగుపరచి ప్రజలకు దగ్గర చేయడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి సహకరించిన అప్పటి ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు,రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, సంబంధిత అధికారులు, కమిషనర్, మేయర్, కలెక్టర్‌తో పాటుపలువురికి కృతజ్ఞతలు తెలిపారు., ప్రత్యేక కృత తెలిపారు.

# మండల పరిధిలో ఓఆర్ఆర్ రాకతో భూముల ధరలకు రెక్కలు....!




**కొల్లిపర డిసెంబర్ 28 (లక్ష్యం న్యూస్)**

మండల పరిధిలో అమరావతి రింగ్ రోడ్డు రాకతో ఈ రోడ్డు వెళ్లే అన్ని గ్రామాలతో పాటు, పరిసర ప్రాంత గ్రామాలలో కూడా పంట భూములు ఇళ్ల స్థలాలకు రెక్కలు వచ్చాయి అనే చెప్పాలి. ఓ ఆర్ ఆర్ కు సంబంధించి కీలక అడుగు పడింది, ఈ ఓ ఆర్ ఆర్ 121 గ్రామాల నుండి 189.9 కిలోమీటర్ల పొడవుతో ఈ రోడ్డు నిర్మాణం జరుగుతుంది. దీనిలో భాగంగా ఓ ఆర్ ఆర్ వెళ్లే జిల్లాలలో %చీనాా×% భూసేకరణకు గజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ విడుదల అవటంతో గ్రామాలలోని భూములు ధరలు పెరిగిపోయినట్లు రైతులు చెబుతున్నారు. ఒక ఎకరా మాగాణి భూమి లేదా మెట్ట భూమి గతంలో 30 నుండి 50 లక్షలు రూపాయల రేటు ఉంటే ప్రస్తుతం 70 లక్షల రూపాయల నుండి ఒక కోటి రూపాయలు వరకు రేటు పలుకుతుందని తెలిపారు. ఇక ఈ ఓ ఆర్ ఆర్ క్రింద ప్రభుత్వ భూసేకరణ చేసే రైతులకు ప్రస్తుతం భూమి ఉన్న విలువ కన్నా రెండున్నర రెట్లు ఎక్కువ రేటు కలిపి ఇవ్వనున్నట్లు ప్రభుత్వ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో మండలంలో ఓ ఆర్ ఆర్ వెళ్లే ఐదు గ్రామాలలో ప్రభుత్వ లెక్కల ప్రకారం భూమి విలువలు ఈ విధంగా ఉన్నాయి.

- అత్తోట గ్రామంలో ఒక ఎకరా భూమి ఏదైనా ప్రభుత్వం విలువల ప్రకారం 22 లక్షలుగా ఉంది
- కుంచవరం గ్రామంలో ఒక ఎకరా భూమి ఏదైనా ప్రభుత్వం విలువల ప్రకారం 19 లక్షలుగా ఉంది
- దంతులూరు గ్రామంలో ఒక ఎకరా భూమి ఏదైనా 19 లక్షలుగా గా ఉంది
- మున్నంగి, వల్లభాపురం గ్రామాలలో ఒక ఎకరా భూమి ఏదైనా 25 లక్షలు గా ఉంది. ఈ రేట్ల ప్రకారం ఓఆర్ఆర్ కి భూమి ఇస్తున్న రైతులకు ప్రభుత్వం రెండున్నర రెట్లు అధికంగా నష్టపరిహారం అందజేస్తుంది.



# భూముల రీ సర్వే గ్రామసభ, అవగాహన ర్యాలీ...!









**కొల్లిపర డిసెంబర్ 28 (లక్ష్యం న్యూస్)**

కొల్లిపర్ర మండలానికి సంబంధించి భూముల రీ సర్వేలో భాగంగా కుంచవరం, దంతలూరు గ్రామాలలో రీ సర్వే చేయడం జరిగింది. ప్రస్తుతం అన్నవరం, పిడపర్రు గ్రామాలలో రీ సర్వే జరుగుతుంది. జనవరి 2వ తేదీ నుండి తూములూరు, శివలూరు, వల్లభాపురం గ్రామాలలో రీ సర్వే నిర్వహించడం జరుగుతుంది. రి సర్వేకు సంబంధించి తూములూరు గ్రామంలో ఈరోజు గ్రామసభ నిర్వహించడం జరిగిందని తహసిల్దార్ సిద్ధార్థ అన్నారు. రైతులు కూడా ఈ గ్రామ సభకు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు అన్నారు, ఈ రీ సర్వే పై అవగాహన కల్పించడం, సర్వే పై రైతులకు ఉన్న అపోహలను తొలగించడం జరిగిందన్నారు. ఈరోజు మధ్యాహ్నం నుంచి శివలూరు గ్రామంలో కూడా రి సర్వే ర్యాలీ నిర్వహిస్తామని సిద్ధార్థ తెలిపారు. అదేవిధంగా సోమవారం వల్లభాపురం గ్రామంలో రి సర్వే నిర్వహిస్తామని తెలిపారు. రీ సర్వేకు సంబంధించి గ్రామ సచివాలయ సర్వే సిబ్బంది ఆయా గ్రామాల రైతులకు తెలియపరుస్తారు. ఆయా గ్రామాల రైతులందరూ కూడా తమ పొలాలకు సంబంధించి డాక్యుమెంట్లను తెచ్చుకోవాలని, మీకు నోటీసులు ఇచ్చిన తేదీల ప్రకారం రిసర్వే కు రైతులు హాజరయ్యి, మీ హద్దుల మధ్య భూమిని మీరు తెలుసుకోవలసిందిగా కోరారు. ఈ రీ సర్వేకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే డిప్యూటీ తహసీల్దార్, మండల సర్వేయర్లు చీఫ్ ఆఫీసర్లుగా అందుబాటులో ఉంటారు అని తెలియపరిచారు. ఈ రీ సర్వే ప్రక్రియలో స్థానిక రైతులు అందరూ భాగస్తులై కార్యక్రమంలో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జి సిద్ధార్థ, డిప్యూటీ తాసిల్దార్, మండల సర్వేయర్ హరికృష్ణ, గ్రామ సర్పంచ్ అరుణాబాయి, ఉపసర్పంచ్ ఆరుమళ్ళ శివారెడ్డి తో పాటు పలువురు గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

